


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 18 అక్టోబర్ 2025 పేజీలు 13


## భారీ జన సందోహం మధ్య కోలాహలంగా

# నామినేషన్ వేసిన వి.నవీన్ యాదవ్

### హాజరైన సీనియర్ నేత వి.హనుమంత రావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ సంప్రదాయ పండగలైన బతుకమ్మ, బోనాల సందడి, మహిళల కళాకారుల నృత్యాలు, కోయ జాతుల డ్రమ్స్... కార్యకర్తల కోలాహలంతో భారీ జనసందోహం మధ్య శుక్రవారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. మొదట యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ నుంచి శ్రీనగర్ కాలనీ మీదుగా భారీ ఊరేగింపుగా... షేక్ పేట్ తాసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సాయిరాంకు రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు సీనియర్ నేత వి.హనుమంత రావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా ఉన్నారు. అంతకు ముందు నిర్వహించిన

మిగతా 2లో

# హయత్ నగర్‌లో కంపుకంపు..!

- డ్రైనేజీ లీక్‌తో కాలనీల్లోని రోడ్లపై పారుతున్న మురుగు
- పట్టించుకోని అధికారులు
- మోటర్లతో స్థానిక చెరువులోకి వదిలేస్తున్న వైనం
- సమస్య పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రోడ్లపై మురుగు పరుగులు పెడుతోంది. దీంతో ముక్కుపుటలు అధిరే దుర్గందం వెదజల్లుతోంది. డ్రైనేజీ పైప్‌లైన్లు పగలడమే సమస్యకు ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజీ రోడ్లపై పారుతున్నా అధికారులు స్పందించకపోవడంతో స్థానికులే మోటర్లతో సమీపంలోని చెరువులోకి మోటర్లతో ఎత్తిపోస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. **డ్రైనేజీ లీక్‌తో రోడ్లపై మురుగు పరుగులు..** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ, గాయత్రీ నగర్ కాలనీలతోపాటు సుమారు 20 నుంచి 25 కాలనీల్లో డ్రైనేజీ పైప్‌లైన్లు పగిలి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తూ వరదలను తలపిస్తోంది. దీంతో స్థానిక ప్రజలు బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండగా, ఇంటి తలుపులు తెరిస్తే చాలు ముక్కుపుటలు అధిరేలా దుర్వాసన వచ్చేస్తుందని ఆయా కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనకు భోజనం కూడా చేయలేకపోతున్నామని చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీ పైప్‌లైన్ పగలడంతో

మిగతా 2లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం లక్ష్యం

- కార్యకర్తలతో కేటీఆర్, హరీష్‌రావు సమీక్ష
- సోమాజిగూడ డివిజన్ ఎన్నికల బాధ్యతలను హైకోర్టు న్యాయవాది దీప్తి నాగేందర్ గౌడ్‌కు అప్పగింత



సోమాజిగూడ/మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టిఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం సోమాజిగూడలో జరిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి టి. హరీష్ రావు నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది .సమావేశంలో ఎమ్మెల్యేలు మర్రీ రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్, మరియు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సోమాజిగూడ డివిజన్ బాధ్యతలను హైకోర్టు న్యాయవాది దీప్తి నాగేందర్ గౌడ్‌కు అప్పగిస్తూ పార్టీ కొత్త నియామకాన్ని ప్రకటించింది.కేటీఆర్ మాట్లాడుతూ ు "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించాలంటే ప్రతి ఒక్క కార్యకర్త ఇళ్లకెళ్లి ప్రజల మద్దతు పొందేలా కృషి చేయాలి అని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రజల ముందుంచాలి," అని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ు "ఈ ఎన్నిక కేవలం ఓ రాజకీయ పోటీ కాదు, ఇది తెలంగాణ అభివృద్ధి పట్ల ప్రజల విశ్వాస పరీక్ష. ప్రతి కార్యకర్త పార్టీ గౌరవాన్ని నిలబెట్టేలా పని చేయాలి," అని తెలిపారు.డివిజన్ బాధ్యతలు స్వీకరించిన దీప్తి నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ ు పార్టీ నాయకులు"కేటీఆర్ , హరీష్ లు తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాను అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఇంటి వద్దకు చేరి ప్రజల మద్దతు సాధిస్తాను," అని ప్రతిజ్ఞ చేశారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఘన విజయవంతం చేయాలని సంకల్పించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
18 అక్టోబర్ 2025

# అన్ని వర్గాల వారు బీసీ బందులో పాల్గొని విజయవంతం చేయండి

**జాతీయ ఎంబీసీ డిఎన్టి సంక్షేమ సంఘం అధ్యక్షులు బంగారి నరసింహసాగర్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ సమాజానికి చెందిన వారు లేదా బీసీ వర్గాల వారు ఇతర వర్గాల వారు ఎంత సంఖ్య ఉంటే అంత సంఖ్య ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన సందర్భంగా అట్టి విషయాన్ని ప్రజలు పరిగణలోకి తీసుకొని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జాతీయ ఎంబీసీ డిఎన్టి సంక్షేమ సంఘం అధ్యక్షులు బంగారి నరసింహ సాగర్ గెలిపించడం జరిగిందన్నారు. కానీ ఒకదానికి ఒకటి పొంతన లేకుండా వ్యవహారం జరుగుతూ కాంగ్రెస్ పార్టీ బిసి లకు 42% ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కానీ గతంలో కేసీఆర్ 27% ఉన్న బీసీల రిజర్వేషన్ ని ఒకే జీవోతో తగ్గించి స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్లిన నాడు అది ఎలా చెల్లుబాటు అయిందో మరి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అన్ని పార్టీలు అసెంబ్లీలో ఆమోదించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం జీవో నైన్ తీసుకొచ్చిన మరి ప్రస్తుత కోర్టు న్యాయమూర్తులు ఎందుకు ఈ విధమైన వైఖరి వహిస్తున్నారు అన్నారు. ఎవరో ఒకరు పిటిషన్ వేస్తే అసెంబ్లీ తీర్మానం ముఖ్యమంత్రి క్యాబినెట్ తీర్మానం రాజ్యాంగపరంగా ఇచ్చిన జీవో అన్ని పనికిరావు అన్నట్టుగా కోర్టులు వివరిస్తున్నాయి. మరి ఆనాడేమో కెసిఆర్ తెచ్చిన ఒకటే జీవో పెంచిన దాన్ని తగ్గిస్తే ఇమ్మీడియేట్లీ అమలులోకి వచ్చింది అన్నారు. ఆనాడు కోర్టులు ఎలాంటి చర్య తీసుకోలేదు మరి నేటి కోర్టులు ఈ విధంగా చేస్తున్నాయంటే తిట్టను పోరా గాడిద కొడకా అనే విధంగా ప్రభుత్వం వివరిస్తుందా? ఈ పరిపాలకులు వివరిస్తున్నారనేది నగ్నసత్యంగా మా భావన కావున ఓ బీసీ సమాజమా ఓ ఎంబిసి సమాజామా అదే విధంగా ఎస్సీ ఎస్టీ మిగతా అన్ని వర్గాల వారు ఈ విషయాన్ని గమనించాలన్నారు. బీసీలు ఇబ్బంది పడే వంత్తైతె ఎన్నడూ ఒకనాడు మిగతా వర్గాల వారిని కూడా ఇదే విధంగా చేసే దుస్థితిసి వస్తుంది అని అన్నారు. మనమందరం ఏకమై ఈ పాలకులకు ప్రజలందరూ ఏకమైనారు బీసీలకు 42% ఇవ్వడం న్యాయమైనదని భావన వచ్చే విధంగా మన అందరి ఉద్యమం ఉండాలని అన్నారు. అయ గ్రామాలలో ఉండే జడ్పిటిసి కార్పొరేటర్లు ఎంపీటీసీ సర్పంచులు వార్డు మెంబర్లు మీరు ఏ పార్టీలో ఉన్న నేడు జరగబోయే బీసీ బందులో మీరందరూ బయటకు వచ్చి సంపూర్ణ బంధు జరిగే విధంగా ఎక్కడికి అక్కడ కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. ఎంబీసీ కుల సంఘాలు బీసీ కులాలు వివిధ కులాల వాళ్ళు అందరు బందు ముఖ్యమంత్రి, వివిధ రాజకీయ పార్టీల నాయకులను కన్ను తెరిపించే విధంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ద్వంద వైఖరి వహిస్తున్న కోర్టుల వ్యవహారాలు, కోర్టులలో ఉన్న న్యాయదేవత కళ్ళుకు కట్టిన బట్ట ఊడిపోయి కళ్ళు తెరిచే విధంగా ఈ అక్టోబర్ 18 బీసీ బంధు ఉండాలని ఈ బందులో ప్రతి ఒక్కరం పాల్గొనాలని బంగారి నరసింహ పేర్కొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు చేపట్టాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ మాట్లాడుతూ... సీసీ రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, క్రాంతి కిరణ్, నాగరాజు, నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఉద్యోగులంతా బందును విజయవంతం చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సాధించడమే ధ్యేయంగా బీసీ జేఏసీ పిలుపుమేరకు జరుగుతున్న నేటి బందులో తెలంగాణ బీసీ ఉద్యోగులంతా పాల్గొనాలని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, బీసీ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు తామంతా బందుకు సహకరిస్తున్నామని అన్నారు. అన్ని వర్గాల ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉదయం, భోజన విరామం సమయాల్లో నిరసనలు తెలపాలని కోరారు. రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో పెట్టి రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శిలు డాక్టర్ రమ, శంకర్ గౌడ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, యాదయ్య, రామరాజు, మహేంద్ర సాగర్, జగన్మోహన్, మహేష్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల మహా పాదయాత్ర భక్తులకు... ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సత్కారం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బిహెచ్ఇఎల్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్ర బృందానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శాలువాలతో సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం రంగనాథ్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిహెచ్ఇఎల్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల వరకు పాదయాత్ర చేయడం అభినందనీయమని, శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఏ ఆటంకం లేకుండా భక్తులు సురక్షితంగా తమ యాత్ర పూర్తి చేయాలని కోరారు. అనంతరం గోపనపల్లి తండాకు చెందిన సీనియర్ నాయకుడు అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద విందు ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం కాలినడకన శబరిమల బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వామిలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, తుమ్మల రుశ్యన్త్ రెడ్డి,తుమ్మల ప్రతాప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఎస్.ఎన్.రెడ్డి, శ్రీశైలం, కిరణ్, పాదయాత్ర భక్తులు, సీనియర్ నాయకులు, శేఖర్, సుమన్, శ్రీశైలం,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు కృషి

**స్వాతంత్ర్య సమరయోధులు-దేశ రాష్ట్రపతులు-భారత ప్రధాని-ముఖ్యమంత్రుల చిత్రాలను ఉంచి పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీటం వేసిన త్రిమూర్తి పిళ్లయ్**




అబిడ్స్జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వెనుకగల గోడలకు ప్రముఖ సంఘ సేవకుడు,జంతుప్రేమికుడు, వికలాంగుడు అయిన త్రిమూర్తి పిళ్లెయ్ దేశ స్వాతంత్ర్యంకోసం ప్రాణత్యాగం చేసిన దేశ భక్తులను,భారత రాష్ట్రపతి,దేశ ప్రధానులు,వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇతర దేశ భక్తులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు చిత్రాలను గోడలకు అంటించి, పరిసరాల పరిశుభ్రతకు తనవంతు కృషి చేస్తున్నారు. గతంలో ఈ గోడలవద్ద స్థానికులు,ఇతరులు చెత్త చెదారంతోపాటు మట్టిని పడవేసేవారు, దీంతో ఈ పరిసరాలు అంతా దుర్గంథంగా దర్శనం ఇచ్చేది. ఈ దుర్గంధాన్ని పారద్రోలేందుకు త్రిమూర్తి పిళ్లెయ్ స్వయంగా తన సొంత ఖర్చులతో దేశ భక్తుల,స్వాతంత్ర్య సమరయోధుల,భారత రాష్ట్రపతుల,భారత ప్రధాన మంత్రుల,వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల,కేంద్ర,రాష్ట్ర మంత్రుల చిత్రాలను గోడలకు అంటించి, వాటిని పరిరక్షించడమేగాక, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు తనవంతు కృషి చేస్తున్నారు. అంతేగాక ఈ రోడ్డు మార్గంలో రాత్రి పూట చీకటిగా ఉండడంతో, స్వల్పంగా రోడ్డు ప్రమాదాలు,మహిళలపట్ల, బాలికలపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడంతో, ఎంతో చొరవ తీసుకుని, త్రిమూర్తి పిళ్లెయ్,బల్దియా నాంపల్లి సర్కిల్ ఏలక్ట్రికల్ విభాగం సిబ్బందిచేత వీధి దీపాలను వెలిగించేందుకు తనవంతు కృషి చేస్తున్నారు. సామాజీక సేవలో త్రిమూర్తి పిళ్లెయ్ అందిస్తున్న సేవలు మర్చిపోలేనివి.

## భారీ జన సందోహం మధ్య కోలాహలంగా నామినేషన్ వేసిన వి.నవీన్ యాదవ్

**మొదటి పేజి తరువాయి :**

భారీ ర్యాలీలో మాజీ ఎంపీ అజహరుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, కార్పొరేటర్లు సి.ఎన్ రెడ్డి, సంగీత యాదవ్ తదితరులు పాల్గొన్నారు, చివర్లో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వచ్చి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించడం కొసమెరుపు.

# హయత్ నగర్‌లో కంపుకంపు..!



**మొదటి పేజి తరువాయి :**పక్కనే ఉన్న ఇండ్ల బునాదుల్లోకి ఆనీరు చేరి ఓ ఇల్లు సైతం ఓ పక్కకు వరడంతో ఆ ఇంటిని కూల్చే దుస్థితి వచ్చింది. మురుగునీటి విషయమై ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని అన్నారు.

**చెరువులోకి మురుగు..** డ్రైనేజీ లీకై రోడ్లపై నీరు పారుతోందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకోకపోవడంతో స్థానిక కాలనీ వాసులు గుంతల తీసి, అక్కడే మోటర్లను ఏర్పాటు చేసి పక్కనే ఉన్న చెరువులోకి మురుగుని పంపిస్తున్నారు. దీంతో చెరువు మొత్తం డ్రైనేజీ నీటితో నిండిపోయి దుర్గందం వెదజల్లుతోంది. మరోవైపు సమస్యను పట్టించుకోవాల్సిన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల కోసమే తప్ప గెలిచిన తర్వాత ఇటువైపు కూడా ప్రజాప్రతినిధులు రావడం లేదని రోపిస్తున్నారు.

**పునర్నిర్మాణమే పరిష్కారం..** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సుమారు 20 నుంచి 25 కాలనీల్లో ఈ డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు చెబుతున్నారు. భారీ వర్షాలు వస్తే చాలు ఇక్కడ ఉన్న ఏదో ఒక కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ లీకై రోడ్లపై మురుగు పారుతోందని, దీని ప్రధాన సమస్య పైప్‌లైన్లు సరిగా లేకపోవడమేనని అంటున్నారు. డ్రైనేజీ పైప్‌లైన్లను పునర్నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆయా కాలనీల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# నోటి చర్మం.. నిలిపింది ప్రాణం

## ▶▶ నేపాల్ యువకుడి మూత్రనాళం పునర్నిర్మాణం

## ▶▶ నోటి చర్మంతో దాన్ని బాగుచేసిన ఏఐఎన్‌యూ వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సంక్లిష్టమైన యూరాలజీ శస్త్రచికిత్సలు చేయడంలో పేరెన్నికగన్న ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు 38 ఏళ్ల నేపాలీ యువకుడికి పాడైన మూత్రనాళాన్ని అతడి నోటి చర్మంతో పునర్నిర్మించి విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. తీవ్రమైన యూరాలజీ సమస్యలున్న యువతకు అత్యాధునిక మినిమల్లీ ఇన్వేజివ్, పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు చేయడంలో ఆస్పత్రి నిబద్ధతను ఈ విజయం మరోసారి చాటిచెప్పింది.

కిడ్నీల నుంచి మూత్రకోశానికి మూత్రాన్ని తీసుకెళ్లే మూత్రనాళాలు చాలా సన్నగా ఉంటాయి. అవి ఏమైనా దెబ్బ తింటే వాటికి మరమ్మతులు చేయ డం గానీ, పునర్నిర్మించడం గానీ చాలా కష్టం అవుతుంది. నోట్లో ఉండే చర్మం (బకల్ మ్యుకోసా) పొరను ఉపయోగించి నేపాలీ యువ కుడికి మూత్రనాళాన్ని పునర్నిర్మించి అతడికి ప్రాణ దానం చేశారు. ఏఐఎన్‌యూ వైద్యులు ఇందుకు సంబంధించిన వివరాలను నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సి.మల్లికార్జున తెలిపారు. ఇటీవల నేపాల్ నుంచి ఒక రోగి వచ్చారు. అతడికి చిన్నతనంలోనే కిడ్నీ సమస్య రావడంతో ఒక కిడ్నీ బాగా చిన్నగా అయిపోయింది. చాలాకాలం నుంచి మిగిలిన ఒక కిడ్నీతోనే ఉంటున్నారు. ఇటీవల ఆ కిడ్నీ నుంచి వెళ్లే మూత్రనాళం పైభాగంలో రాళ్లు ఏర్పడడం తో తమ స్వదేశంలో చికిత్స కోసం వెళ్లారు. అక్కడ ఆయనకు లేజర్ పరిజ్ఞానంతో రాళ్లు పగలగొట్టి తీశారు. అయితే దురదృష్టవశాత్తు ఆ సమయంలో మూత్రనాళం కొంత దెబ్బతింది. అసలే సన్నగా ఉండే మూత్రనాళం మరింత సన్నగా అయిపోయింది. దాంతో మూత్రవిసర్జనకు సంబంధించిన సమస్యలు తలెత్తి అక్కడి నుంచి ఇక్కడకు పంపారు. ఇక్కడ మా ఆస్పత్రిలో ఆయన్ను పరీక్షించి, నోటి చర్మంతో మూత్రనాళ పునర్నిర్మాణం చేశాం. అది సన్నటి పొరలా ఉంటుంది. దెబ్బతిన్న మూత్రనాళం దగ్గర దాన్ని అతికించినప్పుడు చుట్టూ అతుక్కుపోయి.. ట్యూబుకు పంక్చర్ వేసినట్లుగా దాన్ని సరిచేస్తాం. ఇదంతా చాలా సంక్లిష్టమైన ప్రక్రియ. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు చాలావరకు లైంగికంగా వ్యాపిస్తాయి. దానివల్ల మూత్రమార్గం (యూరేత్రా) కొంత దెబ్బతింటుంది. అలా అయినప్పుడు దాన్ని సరిచేయడానికి మేం నోటి చర్మం పొరను ఉపయోగించేవాళ్లం. అయితే, దాన్ని ఇప్పుడు మూత్రనాళం పునర్నిర్మాణానికి ఉపయోగించడం అనేది మాత్రం పూర్తిగా కొత్త విధానం. దీనంతటినీ సాధారణంగా ఓపెన్ పద్ధతిలో చేస్తారు. కానీ మేం లాప్రోస్కోపిక్ లేదా రోబోటిక్ పద్ధతుల్లో చేస్తున్నాం. బకల్ మ్యుకోసా.. అంటే నోటిలోపల ఉండే చర్మం పొర అనేది సాధారణంగా మనం తినే ఆహారాన్ని తినడానికి, నమలడానికి, రుచి చూడడానికి ఉపయోగపడుతుంది. అలాంటిదాన్ని గతంలో మూత్రమార్గం పునర్నిర్మాణానికి, ఇప్పుడు మూత్రనాళాల పునర్నిర్మాణానికి కూడా ఉపయోగిస్తున్నాం. మూత్రమార్గం, మూత్రనాళం రెండూ వేర్వేరు. మూత్రనాళాలు కిడ్నీల నుంచి మూత్రాన్ని బ్లాడర్‌కు (మూత్రకోశానికి) తీసుకెళ్తాయి. మూత్రమార్గం అనేది మూత్రకోశం నుంచి శరీరం బయటకు మూత్రాన్ని తీసుకెళ్తుంది. టెక్నాలజీ అనేది ఎప్పుడూ వరంలాగే ఉంటుంది. లేజర్ రాక ముందు, వచ్చిన తర్వాత కిడ్నీల్లో రాళ్ల తొలగింపు ప్రక్రియ చాలా మారింది. చాలామంది వైద్యులు రోగులకు ఇబ్బంది లేకుండా ఉండాలని లేజర్ పరిజ్ఞానం వాడదామని సూచిస్తారు. రోగులు కూడా ఇదే మంచిదని దీనికి ప్రాధాన్యం ఇస్తారు. అంతవరకు బాగానే ఉంటుంది. అయితే, లేజర్‌ను వాడే క్రమంలో కొన్ని జాగ్రత్తలు కూడా తప్పనిసరిగా పాటించాలి. అలాగే దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలి. మూత్రమార్గం (యూరేత్రా) పునర్నిర్మాణం కొంతవరకు పర్వాలేదు. అది బ్లాడర్ నుంచి బయటకు మూత్రాన్ని తీసుకెళ్తుంది. మూత్రనాళాలతో (యూరేటర్) పోలిస్తే ఇది కొంత పెద్దగానే ఉంటుంది కాబట్టి దాని మరమ్మతులు చేయగలం. కానీ మూత్రనాళాలకు పునర్నిర్మాణం చేయడం సవాలుగా మారుతోంది. ఇప్పుడు నోటి చర్మం పొర ఉపయోగంతో దీన్ని కూడా అధిగమించగలుగుతున్నాం" అని డాక్టర్ మల్లికార్జున సూచించారు.

## హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో స్టార్లా జ్యువెల్స్ తన రెండవ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ఆవిష్కరించింది



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ లగ్జరీ ఫైన్-జువెలరీ అయిన స్టార్లా జ్యువెల్స్, గచ్చిబౌలిలోని లె మెరిడియన్ భవనంలో తన రెండవ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించింది, ప్రముఖ యువ రచయిత్రి, స్టార్లా బ్రాండ్ అంబాసిడర్ సంజన సోమవరపు, రేఖ, శశి జ్యోతిప్రజ్వలన చేశారు. జూబ్లీ హిల్స్ ఫ్లాగ్‌షిప్ అద్భుతమైన విజయం తర్వాత, ఈ కొత్త స్టోర్ చక్కటి ఆభరణాలను మేము అందిస్తున్నాం, బంగారువజ్రాలు తో తయారు చేసిన నెక్లెస్, వజ్రాల దుద్దులు లో మేము మిగతావారికంటే ప్రత్యేకం. మేము తయారు చేసే డిజైన్లు చేతితో వజ్రాలు అమర్చబడతాయి, ప్రతివారికీ ఇవి సెట్ అయే విధంగా మేము ప్లాన్ చేసి డిజైన్ చేస్తున్నాం, వజ్రాల సెట్స్ అంటే స్టార్లా నే గుర్తించేలా చేయడం మా లక్ష్యం. అద్భుతమైన డిజైన్‌లను సృష్టించడం, కస్టమర్ విశ్వాసాన్ని పెంపొందించడం మరియు ఉత్తమ ధరలకు అత్యున్నత నాణ్యతను నిర్వహించడంపై స్టార్లా జ్యువెల్స్ దృష్టి పెడుతుంది అని లిసంజన సోమవరపు తెలిపారు. గచ్చిబౌలి ఫ్లాగ్‌షిప్ స్టోర్లో స్టార్లా యొక్క తాజా సేకరణలైన ల్యాబ్-గ్రోన్ డైమండ్ సాలిటైర్లు, రోజువారీ చక్కటి ఆభరణాలు మరియు బెస్పోక్ బ్రైడల్ పీస్‌లు ఉన్నాయి. "స్టార్లా లో, ప్రతి సృష్టి నాణ్యత ప్రమాణంతో ప్రారంభమవుతుంది అని స్టార్లా జ్యువెల్స్ సహ వ్యవస్థాపకురాలు మరియు క్రియేటివ్ డైరెక్టర్ రేఖ సోమవరపు అన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా, స్టార్లా 'కొనుగోలు పై ప్రత్యేక తగ్గింపు ఇస్తుంది వజ్రాల పై 20% తగ్గింపు, 100% ఉచిత పాత-బంగారం మార్పిడి, బంగారు నాణేలు మరియు ప్రత్యేక ప్రారంభ-వార అనుభవాలను అందిస్తోంది.

## డ్రీంహ్యాక్ కామిక్ కాన్ 2025 కలయికగా హైదరాబాద్‌లో మూడు రోజుల గేమింగ్ మహోత్సవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలోనే అతిపెద్ద డిజిటల్ ఫెస్టివల్‌గా గుర్తింపు పొందిన డ్రీంహ్యాక్ ఇండియా 2025, ఈసారి హైదరాబాద్ కామిక్ కాన్‌తో కలయికగా మూడు రోజులపాటు గేమింగ్, ఈ స్పోర్ట్స్ మరియు పాప్ కల్చర్ అభిమానులకు వినోదభరిత అనుభవాన్ని అందించబోతోంది. ఈ వేడుకలు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరుగనున్నాయి.
ఆరవ వార్షికోత్సవ ఎడిషన్‌గా జరుగుతున్న ఈ సారి వేడుక మరింత వైభవంగా ఉండనుందని నిర్వాహకులు వెల్లడించారు. ఈ స్పోర్ట్స్ ఉత్సాహాన్ని కామిక్ కాన్ సృజనాత్మకతతో మిళితం చేసి అభిమానులకు మరిచిపోలేని అనుభూతిని అందించనున్నట్లు తెలిపారు. కాస్ప్లే పోటీల్లో విజేతలకు 50,000 వరకు బహుమతులు ప్రకటించారు. దేశవ్యాప్తంగా పేరుగాంచిన గేమింగ్ స్టార్లు స్కౌట్ (తన్మయ్ సింగ్), సెన్సై ఐ జి ఎల్ ఘాటక్, వంశజ్, అభి9 ఏవీఎస్ తదితరులు ఈ ఈవెంట్‌లో పాల్గొని అభిమానులను ప్రత్యక్షంగా కలవనున్నారు. నాడ్విన్ గేమింగ్ మేనేజింగ్ డైరెక్టర్ అక్షత్ రాఠీ మాట్లాడుతూ "గత ఆరు ఏళ్లుగా డ్రీంహ్యాక్ కామిక్ కాన్ కలయిక భారత గేమింగ్ రంగానికి కొత్త ఉత్సాహాన్ని తెచ్చింది. ఈ ఏడాది మరింత బలంగా, పెద్దదిగా వస్తున్నాం," అని పేర్కొన్నారు.
కామిక్ కాన్ ఇండియా సీఈఓ షెఫాలి జాన్సన్ మాట్లాడుతూ "హైదరాబాద్ కామిక్ కాన్ ప్రతి ఫ్యాన్‌కు ఒకే వేదిక. ఈసారి డ్రీంహ్యాక్‌తో కలయిక ఆ ఉత్సాహాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్తుంది," అన్నారు. టికెట్లు ఇప్పటికే డిస్ట్రిక్ట్ యాప్, అలాగే అధికారిక డ్రీంహ్యాక్, కామిక్ కాన్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉన్నాయి.




# నిరసన...!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసిన వారిమీద తక్షణమే చట్టపరమైన చర్య తీసుకోవాలని. ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదని, దేశ న్యాయవ్యవస్థ మీద, ప్రధానంగా రాజ్యాంగం పై దాడిగా చూడాలని. దాడిని నిరసిస్తూ దాడి చేసిన దుండగుడి పై తక్షణం చట్టపరమైన చర్య చేపట్ట వలసిందిగా ముషీరాబాద్ మండల డిప్యూటీ తాసిల్దార్ నాగవాణి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఏ ఆర్ పీ యస్ నేతలు పాల్గొన్నారు.
సామాజిక ఉద్యమ నమస్కారాలతో ..మీగజ్జల రాజశేఖర్ మాదిగ. %వీ=ూా-మీ్రూా% ముషీరాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్. సీనియర్ నాయకులు అమ్ముగూడెం దశరథ్ మాదిగ. కలవల కుమారస్వామి మాదిగ. మీసాల శంకర మాదిగ. రోషన్ వినాయక రావు మాదిగ. చిలక ఎల్లయ్య మాదిగ. అంతాటి నరసింహ మాదిగ. పాపిడి రాజు మాదిగ. శ్రీ పల్లి అశోక్ మాదిగ. గడ్డం రమేష్ మాదిగ. దేశ్ పాండే నాగరాజు మాదిగ. శంకర్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

**పేరు మార్పు ప్రకటన**

నేను కన్నేమర్ల రాధిక (G ప్రేమలత) W/o కన్నేమర్ల సుధాకర్, నివాసం హౌస్ నం. 12-11-1937, అంబర్‌నగర్, లలితానగర్, సికింద్రాబాద్ 500061, ఆధార్ నం. 2199 8711 0363. నా పెళ్లికి ముందు పేరు జి. ప్రేమలత (D/o లేట్ జి. గండయ్య)గా ఉండేది. పెళ్లి తరువాత నాపేరు కన్నేమర్ల రాధిక గా మారింది. ఇరుపేర్లు ఒకటే వ్యక్తిని సూచిస్తాయని ధృవీకరించుతూ, భవిష్యత్ రికార్డుల్లో నా పేరు కన్నేమర్ల రాధిక గా పరిగణించమని కోరుతున్నాను.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE; MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**
O.S. NO. 671 OF 2025
Between:
1. VALLIMALAI VINODHINI,W/o. Late. Vallimalai Srinivasulu, Aged: 51 years, Occ: Housewife, 2. VALLIMALAI VARA PRASAD, S/o.Late. Vallimalai Srinivasulu, Aged: 22 years, Occ: Pvt. Emp., 3. VALLIMALAI YASWANTH S/o.Late. Vallimalai Srinivasulu, Aged: 20 years, Occ: Student., All the Plaintiff No's. 1 to 3 are residents of H. No. 13-80, Flat No. 501, VRN Plaza, Yadav Nagar, Malkajgiri, Medchal-Malkajgiri District-500047 …Plaintiffs
And
1. THE TAHSILDHAR, Malkajgiri, Medchal-Malkajgiri District
2. All Concerned …Defendants
SUMMONS
Notice is hereby given to whomsoever it may concern that my clientsVallimalai Vinodhini, W/o Late. Vallimalai Srinivasulu and 2 Others namely Vallimalai Vara Prasad and Vallimalai Yaswanthhave filed a suit for declaring them as legal heirs of Late. Vallimalai Srinivasuluwith O.S. No. 671/2025 in the court of the Hon'ble III Addl. Junior Civil Judge; Medchal-Malkajgiri District at Kushaiguda and the matter is posted to 10-11-2025at 10:30 A.M.
Any person having any objection in the aforesaid matter, may contact the undersigned with relevant documents within 7 (seven) days from the date of publication of this notice or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this notice.
[BY ORDER OF THE COURT]
Sd/- **A. Leela Krishna** *(BA. LLB)*
Advocate
Plot No. 94/95, Sri Viswamithra Enclave-1, Koheda Road, Toroor,Hayathnagar, R. R. District-501511, Cell: +91-8121578785

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE : MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA**
O.S.No. 799 OF 2026
BETWEEN:
Smt Pochampally Renuka and others ...Plaintiffs
And
1 LIC Housing Finance Limited , 2 The Tahasildar, Malkajgiri Mandal 3 All Concerns ...Defendants
NOTICE
To,
Defendant No.3 : All Concerns
Please take notice in the above case which is filed by the Plaintiffs against All Concerned for Declaration to Declare the Plaintiffs are the Legal Heirs of Deceased Pochampally Govind Raj. The Plaintiff No.1 is Mother and Plaintiff No.2 is Brother of deceased Late Pochampally Govind Raj, he died on 01.04.2022 leaving behind the Plaintiff No.1 & 2 as his legal Heirs. The Hon'ble Court posted the above case for appearance of All concerned person(s), on 26.11.2025 either in person (s) or through Advocate(s) at 10-30 A.M. before the Hon'ble I Addl Junior Civil Judge, Medchal-Malkajgiri District, At : Kuchaiguda. Therefore, the concerned persons are requested to appear on 26.11.2025 at 10.30 AM without fail, failing which the matter will be heard and decided on merits.
// BY ORDER OF THE COURT //
**G.MURALI MOHAN,** TS/1069/2005
**M.NARESH P.MOUNIKA**
ADVOCATES
Flat No.G-1, H.NO.12-1-508/B/47, Mallika Nest Apartment, Sripuri Colony, Lalapet, Secunderabad-500040 TS. Cell: 99515 41667.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA**
O.S. No. 775 of 2025
BETWEEN
1. Smt. Ponna Uma Kumari, W/o Late Ponna Mallikarjuna Rao, Aged about 56 years, R/o Plot No. 35, Surya Enclave, Tirumalagiri, Hyderabad. 2. Ms. Ponna Nikitha, D/o Late Ponna Mallikarjuna Rao, Aged about 33 years, R/o Plot No. 35, Surya Enclave, Tirumalagiri, Hyderabad. ... Plaintiffs No. 1 & 2
AND
1. The Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District. 2. All Concerned ... Defendants No. 1 & 2
NOTICE
To:
All Concerned
Whereas, the above-named plaintiffs have instituted the present suit in O.S. No. 775 of 2025 before this Hon'ble Court seeking a declaration of legal heirs of Late Sri Ponna Mallikarjuna Rao against the defendants named above.
You are hereby notified that the said suit is posted for hearing on 06.11.2025 at 10:30 A.M. before the Hon'ble Principal Senior Civil Judge, Medchal-Malkajgiri District at Kushaiguda.
If you have any objections or claims in respect of the said matter, you are required to appear in person or through your authorized counsel before the Hon'ble Court on the said date and time, and file your objections, if any.
Failing your appearance, the matter shall be heard and decided ex parte, and appropriate orders or decree will be passed by the Hon'ble Court in accordance with law.
BY ORDER OF THE HON'BLE COURT
(Issued through Counsel for Plaintiffs)
Sd/- **S. Satyanarayana,** Advocate
H.No. BN-138, Street No. 2, Balaram Nagar, Safilguda, Malkajgiri, Hyderabad - 500047.Cell: 63013 70554

# గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలపై కార్యశాల

## ఆరు నేపథ్య రంగాలలో 15 పరిశోధనా పత్రాల సమర్పణ పాల్గొన్న ప్రముఖ ప్రొఫెసర్‌లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ సామాజిక శాస్త్ర సంఘం (ఐఎస్ఎస్) సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్‌ఎస్) సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో 'గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలు: విమర్శనాత్మక దృక్పథాలు, ఉద్భవిస్తున్న ధోరణులు' అనే అంశంపై రెండు రోజుల యువ స్కాలర్ల కార్యశాలను అక్టోబర్ 16-17 తేదీలలో నిర్వహించారు. ఐఎస్ఎస్ అధ్యక్షురాలు, జేఎన్ యూలోని మాజీ సోషియాలజీ ప్రొఫెసర్ మైత్రేయీ చౌదరి ఆన్ లైన్ లో స్వాగత ప్రసంగంతో శ్రీకారం చుట్టుకున్న ఈ కార్యశాలలో సోషియాలజీ విభాగ అభివృద్ధి, దాని ఔచిత్యాన్ని యువ స్కాలర్లను పెంపొందించడంలో ఐఎస్ఎస్ పాత్రను ప్రతిబింబించారు. హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ డి. నరసింహారెడ్డి భారతదేశంలో గ్రామీణ, వ్యవసాయ పరివర్తనలపై లోతైన అవగాహనతో కూడిన వ్యాఖ్యలతో ఈ వర్క్ షాపును ప్రారంభించారు. ఐఐటీ బాంబే, ఐఐటీ హైదరాబాదు, జేఎన్ యూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం, బ్రెజిల్ లోని యూఎఫ్ఎబీసీ వంటి ప్రముఖ సంస్థల నుంచి 15 మంది పరిశోధనా స్కాలర్లు ఆరు నేపథ్య రంగాలలో పత్రాలను సమర్పించారు. ఈ సెషన్లలో బెంగళూరులోని ఫౌండేషన్ ఫర్ ఆగేరియన్ స్టడీస్ నుంచి డాక్టర్ అరిందం దాస్ ప్రాజెక్టు ఆన్ అగ్రేరియన్ రిలేషన్స్ ఇన్ ఇండియా (పీఏఆర) పై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. గ్రామీణ, వ్యవసాయ మార్పును అర్థం చేసుకోవడం', 'గ్రామీణ, వ్యవసాయ సంక్షోభం, ప్రతిఘటనను అర్థం. చేసుకోవడం' అనే రెండు ఆలోచింపజేసే ప్యానెల్ చర్చలలో ప్రొఫెసర్ సురీందర్ జోధా, (జేఎన్ యూ), ప్రొఫెసర్ మనీష్ ఠాకూర్ (ఐఐఎం కోల్ కతా), ప్రొఫెసర్ బి.బి. మొహంతి (పాండిచ్చేరి విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ ఆర్.రామకుమార్ (టీఐఎస్ఎస్, ముంబై), ప్రొఫెసర్ పురేంద్ర ప్రసాద్ (హైదరాబాదు విశ్వవిద్యాలయం), డాక్టర్ ఎస్. సీతాలక్ష్మి (స్వతంత్ర పరిశోధకురాలు, మహిళా కిసాన్ అధికార్ మంచ్ సభ్యురాలు) వంటి ప్రముఖులు పాల్గొన్నారు. సోషియాలజీ విభాగం సమన్వయకర్త డాక్టర్ అవినాష్ తన వందన సమర్పణలో, విభిన్న దృక్కోణాల ద్వారా గ్రామీణ, వ్యవసాయ అధ్యయనాలతో నిరంతర అనుసంధానం కావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ సహ- సమన్వయంలో సాగిన ఈ కార్యశాల యువ పరిశోధకులకు ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలతో విమర్శనాత్మకంగా పాల్గొనడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగపడింది.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

- బీసీల రిజర్వేషన్లు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న బిజెపి
- బీసీల ఓట్ల కోసం మూడు పార్టీలు కపట నాటకాలు ఆడుతున్నాయి
- సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు,, బీసీ ఇంటలెక్చువల్స్ వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలు, విద్యా ,ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బిసి సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుకు ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు బిసి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఎల్బీనగర్ లోని సోషల్ జస్టిస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలలో ఎవరికీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం పట్ల చిత్తశుద్ధి లేదని ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ ప్రజల ఓట్ బ్యాంకు కోసం మూడు పార్టీల్లోని అగ్రకుల నేతలు కపట నాటకాలు ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో పూర్తిగా విఫలమైందని ఇది వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ బీసీలకు రిజర్వేషన్లను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటుందని , మండల కమిషన్ నుంచి ఇదే కుట్ర పూరిత వైఖరి కొనసాగిస్తున్నదని వారు విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలను 10 సంవత్సరాలు పాతాళంలోకి తొక్కిందని, వారు బీసీలు చైతన్యవంతం కావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ, దేశంలోని బిజెపి పార్టీలు బీసీలకు రిజర్వేషన్లు రాకుండా కుట్రలు ,కుతంత్రాలు చేస్తూనే ఉన్నాయని బీసీ ఓట్ బ్యాంకు కోసము నక్కజిత్తుల వేషాలు వేస్తున్నాయని విమర్శించారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కెవి గౌడ్ జాతీయ ప్రతినిదీ కొండల్ గౌడ్,ఉపాధ్యక్షుడు చెన్న శ్రీకాంత్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు గులాం మహిళా విభాగం అధ్యక్షులు గౌలికర్ సోనీ విద్యార్థి యువజన విభాగం అధ్యక్షుడు పెంచిక అశోక్ యాదవ్.సంయుక్త కార్యదర్శి. బాలస్వామి తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలను తీర్చడమే లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ కేఎంఆర్ ఎస్టేట్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుందని ,ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్డుపై ప్రవహిస్తుందని , డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థను మెరుగు పరచాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మధురమైన పాటలు. !!



రాధారాణి ఆర్ట్స్ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో దీపానికి కిరణం ఆభరణం- శీర్షికన సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో నిర్వహించారు .ఆర్గనైజర్ గాయని రాధా రాణి సంతోష్ మోహన్ కృష్ణ రవీంద్ర ఆచార్య ప్రసాద్ బలరామ్ వాణీమాల స్వర కల్యాణి ..గాయనీ గాయకులు పాటలు మధురంగా ఆలాపించారు : **ముషీరాబాద్‌మెజర్ న్యూస్**

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్నగర్ ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలోని ఎల్లమ్మ టెంపుల్ దగ్గర శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మ ఆలయం దగ్గర గుర్తు మగ తెలియని వ్యక్తి మృతదేహం కనిపించిందని, అతడి వయసు సుమారు 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఈ వ్యక్తి చూడడానికి ముస్లింల కనిపిస్తున్నాడని, ఎవరైనా గుర్తిస్తే హయత్ నగర్ పిఎస్ 8712662640, 8712662285 లను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

### 10 నిమిషాల డెలివరీ సేవను ప్రారంభించిన బిగ్‌బాస్కెట్




హైదరాబాద్/ నిజామాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: టాటా ఎంటర్‌ప్రైజ్ అయిన బిగ్‌బాస్కెట్, నిజామాబాద్‌లో తన త్వరిత డెలివరీ సేవను ప్రారంభించింది, ఇది నగర షాపింగ్ అనుభవంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. బిగ్‌బాస్కెట్ నిజామాబాద్ నివాసితులకు తాజా ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్ వ్యక్తిగత సంరక్షణ నిత్యావసరాలు సహా 10,000 కంటే ఎక్కువ ఉత్పత్తుల యొక్క విభిన్న ఎంపికను అందిస్తుంది. అన్నీ ఆకట్టుకునే 10 నిమిషాల్లో డెలివరీ చేయబడతాయి. ఈ సేవ సౌలభ్యాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడింది, వినియోగదారులు అపూర్వమైన వేగంతో వారి ఇళ్ల నుండి కిరాణా సామాగ్రిని కొనుగోలు చేయడానికి వీలు కల్పిస్తుంది. నిజామాబాద్ వేగవంతమైన పట్టణ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందున, వేగం, సౌలభ్యం మరియు విశ్వసనీయత కోసం నగరం యొక్క పెరుగుతున్న ఆకలి దీనిని బిగ్‌బాస్కెట్ యొక్క 10 నిమిషాల డెలివరీ సేవకు ఆదర్శవంతమైన లాంచ్‌ప్యాడ్‌గా చేస్తుంది. జీవనశైలి మరింత బిజీగా మారుతున్నందున డిజిటల్ స్వీకరణ పెరుగుతున్నందున, ఈ సకాలంలో ప్రారంభం నిజామాబాద్ యొక్క మారుతున్న వినియోగదారుల అలవాట్లు పెరుగుతున్న అంచనాలకు సరిగ్గా సరిపోతుంది. ఈ మైలురాయి గురించి బిగ్‌బాస్కెట్ నేషనల్ బిజినెస్ హెడ్ - టైర్ 2, శ్రీ శశి శేఖర్ మాట్లాడుతూ, "నిజామాబాద్‌లో బిగ్‌బాస్కెట్‌ను పరిచయం చేయడం మాకు చాలా సంతోషంగా ఉంది. మా ఇటీవలి విస్తరణలు గణనీయమైన సానుకూల స్పందనను చూపించాయి నిజామాబాద్ నివాసితులు 10 నిమిషాల డెలివరీల సౌలభ్యం నుండి సమానంగా ప్రయోజనం పొందుతారని మరియు దానిని అభినందిస్తారని మేము విశ్వసిస్తున్నాము. నేటి వేగవంతమైన జీవనశైలి యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం ద్వారా కస్టమర్ సంతృప్తిని పెంచడంలో మా అంకితభావాన్ని ఈ సేవ నొక్కి చెబుతుంది."10 నిమిషాల డెలివరీ సేవను ప్రవేశపెట్టడంతో, బిగ్‌బాస్కెట్ నిజామాబాద్‌లో తన ఉనికిని బలోపేతం చేస్తూనే ఉంది, వేగవంతమైన, నమ్మదగిన మరియు విభిన్నమైన డెలివరీ సేవలను అందిస్తోంది. ఈ చర్య ఈ ప్రాంతంలో గణనీయమైన వృద్ధిని పెంచుతుందని, నివాసితులకు కొత్త సౌలభ్యం యొక్క యుగానికి నాంది పలుకుతుందని భావిస్తున్నారు.

## బీసీ బంద్‌కు ఎమ్మెల్యే 'ముఠా' మద్దతు!



ముషీరాబాద్,మేజర్ న్యూస్ : నేడు జరగబోయే బీసీ బంద్‌కు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మద్దతు పలికారు. అశోక్‌నగర్‌లో ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు .కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీసీ రిజర్వేషన్‌ను ప్రకటించిందని అన్నారు.కాంగ్రెస్, బీజేపీలు చిత్తశుద్ధి వుంటే రిజర్వేషన్ల అమలు సాధ్యమేనని అన్నారు.కంటితుడుపు చర్యలతో హైకోర్టు, సుప్రీంకోర్టు అంటూ కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ముషీరాబాద్ నియోజకవర్గంలో బంద్‌ను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. జూబ్లీహిల్స్‌లో అధిక శాతం స్లమ్స్ ఉన్నాయని , ఈ నియోజకవర్గంలో సిట్టింగ్ సీట్‌ను బీఆర్ఎస్ నిలుపుకుంటుందని ధీమా వ్యక్తం చేసారు ఎమ్మెల్యే. షేక్‌పేట పరిధిలోముషీరాబాద్ నియోజవర్గం బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు గత 2 నెలలుగా విస్తృతంగా పర్యటిస్తున్నారని.ప్రచారం చేస్తున్నాని ,జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ జెండా మళ్ళీ ఎగురుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహ, రాకేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

## భాషా సాంస్కృతిక శాఖలో దీపావళి సంబరాలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17:తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ కార్యాలయంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి పూజలు నిర్వహించి, సిబ్బందితో కలిసి దీపాలు వెలిగించారు. కార్యాలయం మొత్తం రంగురంగుల దీపాలతో, ఆకర్షణీయమైన అలంకరణలతో కళకళలాడింది. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహా రెడ్డి మాట్లాడుతూ.. దీపావళి అంధకారంపై వెలుగు గెలిచిన పండుగ అని, మన జీవితాల్లో సద్భావన, సానుకూలత, సహకార భావాలను వెలిగించాలన్నారు. సిబ్బంది అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.
వేడుకల్లో సాహిత్య అకాడమీ కార్యదర్శి బలాచారి, సాంస్కృతిక శాఖ అధికారులు, రఘునందన్, విజయ్ కుమార్, నర్సింహులు, ప్రసాద్ బాబు, శ్రీనివాస్, హేమలత, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ %శ్రీ% నామినేషన్ ర్యాలీలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి పాల్గొన్న ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ పి విజయ రెడ్డి. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

## బీసి బంద్‌కు సంపూర్ణ మద్దతు ... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు (బీసీ) చెందిన ప్రజలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు నిర్ణయానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, బిసి సంఘాల ఐక్య వేదిక(జేఏసి) బంద్ పిలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు ఆయన తెలంగాణలో శనివారం నిర్వహించే బంద్ కు మద్దతు తెలుపుతూ కూకట్ పల్లి ప్రాంతంలోని ప్రజలు కూడా మద్దతు తెలుపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. సంక్షేమ పథకాలు కూడా అందించిందని గుర్తు చేశారు. వెనుకబాటుకు గురైన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తో పాటు అన్ని వర్గాలకు చెందిన వారు కృషి చేయాలని కోరారు. రిజర్వేషన్ల కల్పన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దశ దిశా లేని తొందరపాటు నిర్ణయాలు తీసుకొని ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని పార్టీలతో అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం వద్దకు వెళ్లి రిజర్వేషన్లను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పై సమిష్టిగా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులు శనివారం నిర్వహించే బంద్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.



## హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో క్యాంపస్ ఎకో బజార్ కార్యక్రమం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో శుక్రవారం ఎక్కువ క్లబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఎక్కువ బజార్ను ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో 25 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇష్టాలలో తెలంగాణ వంటకాలు, మిల్లెట్, జ్యూస్ లు, చేనేత ఉత్పత్తులు, పుస్తక ప్రదర్శన తో పాటు వివిధ రకాలైన వంటకాలను విద్యార్థులే ప్రత్యేకంగా తయారు చేశారు. జ్యూట్ బ్యాగులు, మట్టి ప్రమిదలు, ఆవు పేడతో తయారుచేసిన ఉత్పత్తులు రాళ్లలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ మానవుడు ప్రస్తుత పరిస్థితులలో అనేక కాలుష్యాలకు కారణమవుతున్నాడని, సహజ వనరులను కాపాడాలని ఇందుకోసం విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నక్క శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, ప్రతి ఒక్కరు పర్యావరణం పై అవగాహన పెంచుకొని సహజ వనరులను కాపాడాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు నాలుగు గ్రీన్ బోర్డులను బహుకరించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న పాలడుగు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ లక్ష దీపోత్సవంలో దీపాలు వెలిగించినట్లు ప్రకృతి రక్షణ





కోసం లక్ష వృక్షోత్సవం చేసేలా మొక్కలు నాటాలని అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ చాలా ప్రమాదకరమని దానిని నివారించాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఇందిరా, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ యాదగిరి, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, మధు, ప్రొఫెసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సాయిబాబా చౌదరి చేస్తున్న సేవలు అభినందనీయం... జెట్టి కుసుమ కుమార్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ డివిజన్ సర్దార్ పటేల్ నగర్ మండలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేజిఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్ విచ్చేసి మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలపు సాయి బాబు చౌదరి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని ఎంతోమందికి చేదోడు వాదోడుగా అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. కరోనా లో కూడా ఎంతోమందికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనునిత్యం సేవలను అందించారని కొనియాడారు. ఇలాంటి వ్యక్తి రాబోయే రోజుల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఎల్లప్పుడూ నా యొక్క సహాయ సహకారాలు అందుతాయని తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 300మంది స్త్రీ పురుషులు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, రాఘవేంద్రరావు, ఎస్ ఆర్ మోటార్స్ శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, వసంత సునీల్, అన్నే బాబ్జి, చావా శ్రీనివాస్, కాజా నవీన్, నైన్ యాడ్స్ లక్ష్మణ్, గంగాధర్, రేఖా రాజు, బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డాక్టర్ అరవింద్, ప్రవల్లిక, రేణుక డాక్టర్, బిందు, డాక్టర్ కృష్ణ ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేటి తెలంగాణ బంద్ విజయవంతం చేద్దాం

### గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం కార్యదర్శి గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు పిలుపుమేరకు నేటి తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం కార్యదర్శి గోపాల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడికక్కడ బస్సులను నిలిపి ప్రభుత్వ కార్యాలయాలు ,వ్యాపార సంస్థలు సమస్త సేవలను స్తంభింపజేసి బీసీ వాదాన్ని బలంగా వినిపిద్దామని. పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ క్రాంతి క్లబ్ నుండి 8 గంటలకు ర్యాలీగా బయలుదేరి బంద్ విజయవంతం చేద్దామన్నారు. బీసీ సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## హయత్ నగర్‌లో సిపిఆర్‌పై అవగాహన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ మండల్ ఆఫీస్ ఆవరణలో శుక్రవారం ఉదయం 108 సిబ్బంది ఆధ్వర్యంలో సి పీ ఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఆర్ ను ఎమర్జెన్సీ సమయంలో ఎలా చేయాలి అనే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఈఎంఈ రాజబాబు, హయత్ నగర్ ఈఎంటి సత్యం, నరసింహ, సురేష్, గోపి, పైలట్ నరసింహ, సురేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తప్పకుండ విజయం సాధిస్తావ్

## మాగంటి సునితకు వృద్ధుల ఆశీర్వాదం





ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. నీ భర్త మాగంటి గోపీనాథ్ గత 15 యేండ్లుగా జూబ్లీహిల్స్ ప్రజలకు అందజేసిన సేవ, బస్తీల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని నేటికీ ప్రజలు మరచిపోలేదు. నీ భర్త స్థానం భర్తీ ప్రయత్నంలో భాగంగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నీవు తప్పకుండా విజయం సాధిస్తావని దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునితా గోపీనాథ్‌కు వృద్దులు ఆశిర్వాదాలు అందజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ నందన్‌నగర్, వెంకటేశ్వర కాలనీ, కళ్యాణ్‌నగర్, గోకుల్ థియోటర్ వెనుకాల గల పరిసరాల బస్తీలలో ఆ పార్టీ నేతలు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, క్రాంతి కిరణ్, కంటెస్టెడ్ ఎంపి అభ్యర్థి రాగడి లక్ష్మారెడ్డిలతో కలిసి మాగంటి సునిత శుక్రవారం ఇంటింటికి పాదయాత్ర చేస్తు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రేస్, బీజేపి పార్టీలను నమ్మకుండ రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టితో గెలిపించాలని వారు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సునిత, జూపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే సతీమణి ఆయోష షకీల్, ఎర్రగడ్డ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి కంజర్ల పల్లవి యాదవ్, డివిజన్ అధ్యక్ష్యులు సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , నేతలు రఘు, శ్రీకాంత్ గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ సచివాలయనగర్‌లో దీపావళి సంబరాలు

### మున్సిపల్, వాటర్‌వర్క్స్ సిబ్బందికి చిరు కానుకలు అందజేసిన గద్దె విజయ్ నేత

### విజయ్‌నేత సేవా కార్యక్రమాలను కొనియాడిన వక్తలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కాలనీలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిహెచ్ఎమ్‌సి పారిశుద్య కార్మికులు, వాటర్ వర్క్స్ సిబ్బందికి మిఠాయిల బాక్స్‌లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. గత 18 సంవత్సరాలుగా గద్దె విజయ్‌నేత ఇలాంటి కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకమని, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం విజయ్‌నేత దీపావళి సందర్భంగా పారిశుద్య కార్మికులు, ఇతర సిబ్బందికి మిఠాయిలు పంచి వారిని సత్కరించుకోవడం అభినందనీయమని ఈ సందర్బంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ శైలం బోర్డు మెంబర్ విలువేరు కాశీనాద్, సచివాలయనగర్ కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు కూర్మారావు, హనుమంతరావు, బాల్‌రెడ్డి, కృష్ణ, శ్రీధర్, నాగేశ్వర్‌రావు, ప్రముఖ సామాజిక వేత్త శ్రీదేవి, టిడిపి నాయకులు గోవర్దన్, వెంకటేశ్వర్‌రావు, అజ్రత్‌నాయుడు, భాగ్యలక్ష్మి, వెంకట్, రాజు, అశోక్, మల్లేష్, కిరణ్, మురళి తదితరులు పాల్గొని విజయ్‌నేత సేవలను కొనియాడారు.

# నేడు రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జయప్రదం చేద్దాం

### 42 శాతం రిజర్వేషన్లను దక్కించుకుందాం

### అఖిల పక్షం ర్యాలీలో డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః42శాతం రిజర్వేషన్ కోసం జరుగనున్న రాష్ట్ర వ్యాప్త బంద్ లో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. నగరంలోని నిజాం కాలేజ్ చౌస్తాలో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి సెక్రటేరియట్ అంబేద్కర్ విగ్రహం వరకు శుక్రవారం జరిగిన ర్యాలీలో అఖిల పక్షం నాయకులతో కలిసి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న బడుగులకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ స్థానాల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని, కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెష్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం స్థానిక సంస్థలో రిజర్వేషనన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు జరిపించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే అన్ని పార్టీల నాయకులతో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి మోదీని కలిసి పార్లమెంట్‌లో చర్చించి రాజ్యాంగ సవరణ చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పించి వాటికి రక్షణ గా 9వ షెడ్యూల్డ్ చేర్చాలని అందుకు బిజెపి పార్టీ సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పాత రిజర్వేషన్‌తో పార్టీ పరంగా 42 శాతం ఇస్తామని ఎన్నికలకు వెలితే బిసి లంతా ఆ పార్టీల జెండాలను నేలకేసి కొట్టి బహుజన నాయకత్వంలో కొనసాగుతున్న పార్టీలో చేరి రాజకీయంగా ఎదగి పాలకులుగా రాణించాలన్నారు. యువత దోపిడీ వర్గాల తాయిలాలకు అమ్ముడు పోయి పేదల ప్రజలకు అన్యాయం చేయవద్దని ఈ సందర్బంగా ఆయన పిలుపునిచ్చారు.

### నేడు రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జయప్రదం చేద్దాం : కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ల సాధన కోసం నేడు రాష్ట్ర వ్యాప్త బంద్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పిలుపునిచ్చారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో జరిగిన ర్యాలీలో బిసి జెఎసి నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలని లేని పక్షంలో బడుగుల ఆగ్రహానికి గురి కాక తప్పదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి మోదీని కలిసి పార్లమెంట్‌లో చర్చించి రాజ్యాంగ సవరణ చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పించి వాటికి రక్షణగా 9వ షెడ్యూల్డ్ చేర్చాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పాత రిజర్వేషన్‌తో, పార్టీ పరంగా 42 శాతం ఇస్తాం అని ఎన్నికలకు వెళితే బిసి లంతా ఏకమై తగిన బుద్దిచెబుతారని తెలిపారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం

### నేటి బంద్‌ను విజయవంతం చేద్దాం

### టీ. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని కానీ కొంత మంది కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం, కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం లేక పోవడం తదితర పరిణామాలతో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో ఇక క్షేత్ర స్థాయి నుంచి ప్రజలు మమేకంతో పోరాటానికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు బిసి రిజర్వేషన్లు సాధ్యం కాదనే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. బిసి సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఈ నెల 18 న చేపట్టిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపిందని ఆయన వెల్లడించారు. బంద్‌లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, శాంతియుతంగా నిరసనను తెలియజేయాలని మధు యాష్కి పిలుపునిచ్చారు.

### మోహన్ గౌడ్‌కు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శ

- వైద్య చికిత్స కోసం బాధితునికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాధితుని, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించి, మెరుగైన వైద్య చికిత్స కోసం బాధితుడికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహా యం అందచేశారు. వివరాలిలా ఉన్నాయి. మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్య దర్శి, వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ సెక్రటరీ మోహన్ గౌడ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శుక్రవారం ఏఎస్ రావు నగర్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతు న్న బాధితుడు మోహన్ గౌడ్ ని కలిసి పరా మర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను, అక్కడ ఉన్న డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. బాధితుడు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరో గ్యంతో నూరేళ్ళు జీవించాలని కోరుకుంటు న్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యుల కు ఎలాంటి సహాయం కావాలన్నా తాను ఎల్ల వేళలా అండగా ఉంటానని మైనంపల్లి హన్మంతరావు భరోసానిచ్చారు. బాధితుడిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్, సందీప్ గౌడ్ తదితరులు ఉన్నారు

# సంఘటిత ఉద్యమాలతోనే కార్మికుల హక్కుల సాధన




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కార్మిక హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. %ఖన్యూా% రాష్ట్ర అధ్యక్షులు సురుగు ప్రభాకర్, కార్యదర్శి కల్లెం చంద్రశేఖర ప్రసాద్ అధ్యక్షతన జరగగా ప్రధాన వక్తగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్ కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ...శ్రామికుల శ్రమతోనే దేశంలో సంపద ఏర్పడుతుంది.అలాంటి శ్రామికులను భూస్వాములు, పెట్టుబడిదారులు దోపిడీ చేస్తున్నారన్నారు.సమస్త సంపద కార్మికుల శ్రమతో తయారవుతున్నప్పటికీ సంపదపై హక్కు ఎందుకు శ్రామికులకు లేదు.దేశంలో , రాష్ట్రంలో కొన్ని ట్రేడ్ యూనియన్లు శ్రమదోపిడి గురించి కార్మికులకు సోషలిస్టు అవగాహన చెప్పకుండా కేవలం ఆర్థిక డిమాండ్లకే పరిమితమవుతున్నాయి.కార్మిక హక్కుల పోరాట సంఘం పోరాట పటిమతో శ్రమదోపిడిని నిలువరించాలి.తెలంగాణలో భూస్వాముల వ్యాపారస్తులుగా అవతారమెత్తి ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారు.అతి తక్కువ వేతనాలు ఇస్తూ పేదలను మోసం చేస్తున్నారు.కార్మిక సంఘాలు ప్రభుత్వ ఉద్యోగాల కోసం వారి భద్రత కోసం పనిచేయడమే కాదు అట్టడుగు వర్గాల శ్రామికుల కోసం కార్యక్రమం రూపొందించాలి.కేంద్రంలో మోడీ సర్కారు మన దేశం అభివృద్ధి చెందిందని చెప్తుండగా దేశం ఆకలి సూచిలో 105 వ స్థానంలో ఉంది.దేశంలో ఆదాని, అంబానీ కుటుంబాలు అభివృద్ధి అయితే దేశం అభివృద్ధి చెందినట్లు కాదు,375 కుటుంబాల వద్ద దేశ సంపద 90% పోగు అయింది ఇదేనా అభివృద్ధి? రాజకీయ నాయకులపై తీవ్రమైన నేరారోపణలు, క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.వారి ఆస్తులు పైపైకి పెరిగితే పేదలకు తినడానికి తిండి కూడా అందుబాటులో ఉండటం లేదు.దేశ పాలకుల వద్ద పేదరికం, నిరుద్యోగం,ఆకలి పారదోలడానికి ఎలాంటి ప్రణాలికలు లేవు కులం మతం జాతి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు.

సీనియర్ జర్నలిస్టు కాకర్ల సజయ గారు మాట్లాడుతూ...అసంఘటిత రంగ శ్రామికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి లేబర్ కార్డులు మంజూరు చేయాలి.వారిని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వైద్య సదుపాయాలు,విద్య, బీమా పథకాలు వర్తింప చేయాలి.మరోవైపు అన్ని రంగాల్లో మహిళలు శ్రమదోపిడికీ గురౌతున్నారు.పని ప్రదేశాలలో స్త్రీలు లైంగిక అత్యాచారాలు,దాడులకు గురవుతున్నారు.కనీసం ఫిర్యాదు చేసే అవకాశం కూడా లేదు.అసంఘటిత రంగంలోని ఇళ్ళలో పనిచేసే డొమెస్టిక్ వర్కర్స్ సంఘటిత ఉద్యమాలతో "గృహ కార్మికుల " గుర్తింపు పొందినప్పటికీ హక్కుల సాధన మాత్రం సంఘటిత ఉద్యమాలతోనే సాధ్యమవుతుంది.గిగ్ వర్కర్స్, డొమెస్టిక్ వర్కర్స్, సినిమా కార్మికులు మరింత సంఘటితంగా పోరాడాలని అందుకు కార్మికుల హక్కుల పోరాట సంఘం ముందు వరుసలో ఉండాలన్నారు. ఈ సభలో సంస్కృతిక కార్యక్రలు కార్మికులకు నూతనోత్తేజాన్నీ ఇచ్చాయి. శ్రామిక మార్గం ఎడిటర్ మోహన్ బైరాగి, సినిమా కార్మికులు వేదిక లారా,మంచాల వెంకటస్వామి,జి.నాగయ్య,ఎనుముల యాదగిరి... లు ప్రసంగించారు.పత్తిపాటి లక్ష్మి కాంతమ్మ,కాపల్లి, సుచరిత,సాయిలు... తదితరులు పాల్గొన్నారు.

# సంఘీభావం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నేడు బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలంగాణ నిరుద్యోగ జేఏసీ,బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు. చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీలో నిరుద్యోగులు పూర్తి మద్దతును ప్రకటించారు రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలని కోరారు విద్యార్థి నాయకులు డి సలీమ్, వెంకటేష్,నరేష్ ,సంపత్,రవి పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మనసురాబాద్ డివిజన్ ఎరుకల నాంచారమ్మ బస్తికి చెందిన సమ్మయ్యకు గత కొన్ని రోజులుగా కడుపునొప్పి రావడంతో ఆర్థిక ఇబ్బందులతో దవాఖానకు చూపించుకోలేకపోతున్నాడు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని ఆశ్రయించి ఎల్ఓసికి దరఖాస్తు చేసుకున్నాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆయనకు శుక్రవారం రూ. 1,55,000 విలువచేసే చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాల కూల్చివేసిన ఆసిఫ్‌నగర్ మండల అధికార సిబ్బంది

## కూల్చివేత పనుల్లో పాల్గొన్న మండల తహసిల్దార్-గోషామహల్ డివిజన్ పోలీస్-హైడ్రా-జిహెచ్ఎంసి అధికార సిబ్బంది





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆసిఫ్‌నగర్ మండలం ధూల్‌పేట్‌లోని శివలాల్‌నగర్‌లోగల 2.30 ఎకరాల ప్రభుత్వ స్థలంలో భూకబ్జాదారుడు రౌడీషీటర్ ఆశోక్ సింగ్ అక్రమంగా నిర్మించిన కట్టడాలను శుక్రవారం తెల్లవారు జామున ఐదు గంటలకు ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఆధ్వర్యంలో హైడ్రా,జి.హెచ్.ఎం.సి.,మండల రెవెన్యూ ,గోషామహల్ డివిజన్ పోలీసు అధికార సిబ్బందితోకల్సి అక్రమ నిర్మాణాలను జె.సి.బి.లతో కూల్చివేశారు. ఈ సందర్భంగా కూల్చివేతల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకుగాను ప్రత్యేకంగా గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్ పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ మండలం తరపున స్వాతి,కిరణ్,నర్సింహ్మారెడ్డి,ప్రశాంత్‌రెడ్డి,నర్సింగ్‌రావు,గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్,మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్,ఎస్.ఐ.లు వినోద్,శృతి,తోట అనూష,గోషామహల్ ఎస్.ఐ. అజీత్‌సింగ్‌తోపాటు హైడ్రా అధికార సిబ్బంది,బల్దియా సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

# సి.పి.ఆర్.పై ప్రింట్ అండ్ మీడియా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సి.పి.ఆర్.పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి అన్నారు. గాంధీ మెడికల్ కాలేజీ, సికింద్రాబాద్ అలుమ్ని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సి.పి.ఆర్.అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 30మందివరకు ఏలక్ట్రానిక్,ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్ అంబులెన్స్ కార్యదర్శి డా. మహే ంద్రకుమార్ పాల్గొని ప్రసంగిస్తూ సి.పి.ఆర్. ప్రక్రియ చేయి పద్ధతిని వివరించారు. అతి బలంగా, అతివేగంగా ఛాతీ మధ్యలో ఛాతి మర్దన నిమిషానికి 100-120 సార్లు వేగంతో ఛాతికి మర్దన చేయాలనరి, కనీసం 5 సెం.మీ. ఛాతిని మర్దన చేయాలని, ఛాతి మర్దన చేసేటప్పుడు అంతరాయం లేకండా చేయాలన్నారు. ఒక పర్యాయం అంటే 30 సార్లు ఈ మధ్యన తర్వాత రెండు సార్లు శ్వాస అందించడం ,రెండు నిమిషాల్లో ఐదు పర్యాయాలు చేయడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. నీరజలక్ష్మి, డా. చైతన్య ప్రజ్ఞ,హరిప్రియ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల జన్మదినోత్సవాలు శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివ చౌదరి, ఓబిసి సెల్ చైర్మన్ నరేష్ కుమార్, అడ్వకేట్ రఘుపతిరెడ్డి, సోను పుట్టినరోజు సందర్భంగా రమేష్ వారికి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. తద్వారా ప్రజల్లో గుర్తింపు లభించి మంచి నాయకుడిగా ఎదిగేందుకు అవకాశాలు లభిస్తాయన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం : డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్‌లో జరుగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించనున్నారని ఏఐసిసి కెకెసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నవీన్ యాదవ్ నామినేషన్ సందర్భంగా యూసుఫ్‌గూడలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి దోహదపడుతున్నాయని ఈ సందర్భంగా డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సేవ, అనుభవాలు సమాజానికి నూతన దిశ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సీనియర్ సిటిజన్స్ సేవ, అనుభవాలు సమాజానికి కొత్త దిశను చూపిస్తాయని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కాస్మోపాలిటన్ కాలనీలో కార్పొరేటర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిలు పంచి, శాలువాలతో సన్మానించారు.

# చందానగర్‌లో బిసి జేఏసీ ఆందోళన

## రిజర్వేషన్ల వ్యతిరేకుల సద్బుద్ధి ప్రసాదించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు వినతి

### నేడు తలపెట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' ను విజయవంతం చేయాలని సబ్బండ వర్గాలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ వినతి




చందానగర్,మేజర్ న్యూస్ : తెలంగాణలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శేరిలింగంపల్లి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్న వ్యతిరేక శక్తులకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని జేఏసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ లు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేవలం బిసి లకు మాత్రమే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీన బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తలపెట్టిన తెలంగాణ బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, బిసి యువజన సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, జేఏసీ నాయకులు రవీందర్ గౌడ్, చెన్నం రాజు ముదిరాజ్, అడ్వకేట్ రమేష్ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్.. కాంగ్రెస్ పార్టీల పాలన చూశారు. బీజేపికి ఒక్క అవకాశం ఇవ్వండి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- 30 మంది కమలం పార్టీలో చేరిక

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఇప్పటికి వరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనను చూశారు. రానున్న రోజులలో ఏ ఎన్నికలైనా బీజేపి పార్టీకి అవకాశం ఇచ్చి చూడండి. అభివృద్ధి, ప్రజల సంక్షేమం ఫలాలు ఎలా ఉంటాయో మీకే తెలుస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రజలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న జరిగే శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసిన రహ్మత్‌నగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశంలో కిషన్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలన, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూస్తుంటే దొందుదొందే అన్న చందంగా ఉందని తెలంగాణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న ప్రజా శ్రేయస్సు ఆలోచనలు, అభివృద్ధికి చేస్తున్న కృషిని దేశ ప్రజలు గ్రహిస్తున్నారు. వారికి ఇంకోంత బలం చేకూరాలంటే రానున్న ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌లో కాషాయ జెండా రెపరెపలాడి లంకాల దీపక్ రెడ్డి విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిస్తు గడుపగడుపకు వెళ్ళి బీజేపి పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం వివరాలను ప్రజలకు వివరించి కమలం పార్టీ గెలుపుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నేతలకు సూచించారు. అనంతరం యువమోర్చా నాయకుడు భరత్ గౌడ్ ఆద్వర్యంలో 30 యువకులు బీజేపి పార్టీలో చేరారు. కిషన్ రెడ్డి చేతుల మీదుగా వారికి కాషాయ కండువా వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కౌన్సిల్ మెంబర్ బంగారు శృతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతం రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష్యులు



రాజ్ భూపాల్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, డివిజన్ అధ్యక్ష్యులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నగేష్ , నేతలు కిషోర్, మల్లేష్ గుప్త, కనకరాజు, యువమోర్చా నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అభిమతం మేరకే సముచిత నేతకు 'డీసీసీ' పట్టం

- కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టతకు పదవులు పందారం
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ పదవికి ఓటింగ్ ప్రక్రియ






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టవంతం చేయడానికి పార్టీ కోసం కష్ట పడిన వారిని గుర్తించి అలాంటి వారికి పార్టీ అధిష్టానం సముచిత పదవులు కట్టబెడుతుందని ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ అంజలి నింబాల్కర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా శు క్రవా రం మల్కాజిగిరి బాలాజీ ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ప్రతినిధుల ఎన్నిక సమావేశం జరిగింది. ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా హజరైన ఏఐసీసీ పరి శీలకులు డాక్టర్ అంజలి నింబాల్కర్ సమక్షం లో డీసీసీ అధ్యక్షుడు ఎంపిక కోసం బ్యాలెట్ పద్దతిలో ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడుగా ఎవరైతే బాగుంటుందని ఆమె, కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయా లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అట్ట డుగు స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి పార్టీ అధిష్టానం ఈ నియామ కాలను చేపట్టిందని తెలిపారు. పార్టీ సిద్ధాం తాలకనుగుణంగా నడుస్తూ, సైద్ధాంతిక నిబ ద్ధత కలిగిన వ్యక్తులకు, పదవుల పందేరం లో మీ అందరి అభిప్రాయాలకనుగుణంగా ఉండే వారికి పార్టీ అధిష్టానం ప్రథమ ప్రాధా న్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి ఇందిర, డీసీసీ అధ్యక్షుడు హర్షవర్ధ న్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్, కార్పొరేటర్లు, ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, మల్కాజిగిరి ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, డివిజన్ ల అధ్యక్షులు నోరి సత్యమూర్తి, పోతుల వినోద్ యాదవ్, ప్రవీణ్ తో పాటు సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, బీ కె శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్ట ల నాగ రాజుతో పాటు మల్కాజిగిరి నియోజ క వర్గానికి చెందిన 9 డివిజన్ల నుండి నాయ కులు, నాయకురాళ్ళు, యూత్ కాంగ్రెస్ నాయ కులు హజరై ఓటింగ్ లో పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

- అక్టోబర్ 16వ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు
- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన హెచ్ఎండిఏ జయంతి కమిషన్ శ్రీవత్స కోట ఐఏఎస్







హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో అమీర్పేట ఆఫీసులో 16వ తేదీ గురువారం నుండి 17 వ తేదీ శుక్రవారం వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సేవలు విజయ డయాగ్నస్టిక్స్ సెంటర్ అమీర్పేట్ వారి అనుబంధ భాగస్వాములు అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ మరియు క్లో డెంటల్ సహకారంతో ఉచిత హెల్త్ చెకప్ లు మరియు కంటి దంత పరీక్ష లు నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీవత్స కోట ఐఏఎస్, మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మందికి పైగా ఉద్యోగులు కంటి, మరియు దంత పరీక్షలు చేయి ంచుకున్నారు. విజయ డయాగ్నస్టిక్ సెంటర్ ఈ ఉచిత వైద్య శిబిరం సందర్భంగా నమోదు చేసుకున్న ఉద్యోగులకు సమగ్ర హెల్త్ చెకప్ ప్యాకేజీలపై 50% నుండి 65% వరకు రాయితీను అందించింది. ఈ కార్యక్రమం ఉద్యోగుల నుండి విశేష మైన స్పందనను పొందింది మరియు ఉద్యోగుల ఆరోగ్య అవగాహన మరియు శ్రేయస్సు పెంపొందించడంలో చేసిన కృషికి విస్తృతంగా ప్రశంసలు పొందింది.

# రామానుజం విష్ణు ప్రసాద్ 51వ జన్మదిన వేడుకలు




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సీనియర్ జర్నలిస్ట్ రామానుజం విష్ణు ప్రసాద్ 51వ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం మక్తల ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో జర్నలిస్ట్ సాయి, మక్తల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలందర్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు జె. సూర్య ప్రకాష్, వేణుగోపాల్, డి. ప్రకాష్, మహేష్, జె. సుబ్రమణ్యం, జె. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నేటి రాష్ట్ర బంద్‌లో సబ్బండ కులాలు పాల్గొమాలి

## బీసీ రిజర్వేషన్ల సాధించేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదు

## తెలంగాణ గడ్డ పోరాటాలకు అడ్డ తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమం చేపడతాం

## రాష్ట్ర బంద్ సంఘీభావ ర్యాలీలో బీసీ ఎస్సీ ఎస్టీ నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు బీసీల పోరాటం ఆగదనీ నేడు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలో సబండ కులాలు పాల్గొని చరిత్ర సృష్టించాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. శు క్రవారం బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద పూలమాలలర్పణతో ప్రారంభమైన ర్యాలీ నాయకుల కాలినడకన అంబేద్కర్ విగ్రహం (తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద) వరకు నినాదాలతో ముందుకు సాగారు."42% రిజర్వేషన్లు అమలు చేయాలి %-% సామాజిక న్యాయం సాధించాలి!" అనే నినాదాలతో నగరం మార్మోగింది.ఈ మహా ర్యాలీలో బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ విజీఆర్ నారగోని, కో-చైర్మన్ దాసు సురేశ్, రాజారాం యాదవ్, లు నేతృత్వం వహించగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు సంజీవ నాయక్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సుధాకర్, తదితరులు సంఘీభావం తెలిపారు.బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, నేడు జరిగే తెలంగాణ బందుకు అందరూ సహకరించాలని వ్యాపార వాణిజ్య విద్యా సంస్థలు మూసివేసి బీసీ బందుకు సహకరించాలని ఆయన కోరారు .ప్రజాస్వామికమైన డిమాండ్ కోసం బీసీలు చేపట్టే రాష్ట్ర బందుకు తెలంగాణ సమాజం సహకరించాలని సామాజిక న్యాయానికి బోధపడాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు .ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, బీసీ సమాజానికి అండగా అందరూ ఒకటై రాష్ట్ర బందులో పాల్గొని బహుజన రాజకీయ చైతన్యాన్ని నిరూపించాలని ఆయన కోరారు బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బందులో సబ్బండ కులాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ,అగ్రకుల పేదలందరూ బీసీ రిజర్వేషన్ల బందుకు అండగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్సీ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ దక్కాలంటే బీసీలు అందర్నీ కలుపుకొని శాంతియుతంగా బందును విజయవంతం చేయడం ద్వారా తమ గలాన్ని బలంగా వినిపించాలని ఆయన కోరారు బీసీ జేఏసీ వైస్ చైర్మన్ విజీఆర్ నారగోని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బంద్ ఢిల్లీ పెద్దలు సెగగొట్టేలా విజయవంతం చేయాలని కోరారు బీసీ జేఏసీ కో చైర్మన్ కార్యక్రమా సమన్వయకర్త దాసు సురేష్ మాట్లాడుతూ ,జనాభాలో అధిక భాగం ఉన్న బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అందరం ఒకటై బందును విజయవంతం చేయడం ద్వారా భవిష్యత్తులో బహుజన రాజ్యాధికారానికి బాటలు వేస్తుందని ఆయన అన్నారు బిసి జేఏసీ కో చైర్మన్ రాజారాం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు.బిజెపి శాసనసభ్యులు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల శంకర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతంగా బీసీల హక్కుల సాధన కోసం ఏకమై పోరాడే సమయం ఆసన్నమైందని అన్నారు. బందులో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ ర్యాలీలో బీసీ జేఏసీ కోఆర్డినేటర్ లు గుజ్జ కృష్ణ, ఇంకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బి మనీ మంజరి, కనకాల శ్యాం కుర్మా మాల మహానాడు నాయకులు మందల భాస్కర్ , నిమ్మల వీరన్న, వీరేందర్ గౌడ్, పద్మావతి, తారకేశ్వరి, సంధ్య సమతా యాదవ్, జ్ఞానేశ్వర్ వారాల శ్రీనివాస్, నరేష్ ప్రజాపతి, తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా నవీన్ యాదవ్ నామినేషన్

- నవీన్ యాదవ్ అధిక మెజారిటీతో గెలుపు ఖాయం
- బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ






బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. శుక్రవారం బోరబండ బస్ స్టాప్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాల్, చైర్మన్‌లు శోభారాణి, విజయ్‌బాబు, కార్పొరేటర్ ముస్తఫా, బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా ర్యాలీలో పాల్గొన్నారు. బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా బిడ్డ నిలబడ్డాడు అని మమ్మల్ని ఆదుకునే బిడ్డ, మా గరీబోల్లను ఆదుకునే బిడ్డ అని స్వచ్ఛందంగా వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి డివిజన్ గల్లీ, వాడ వాడ నుంచి, కాలనీల నుంచి మహిళలు, యువకులు, పెద్దలు ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంతి రెడ్డి ఆశయాలను, ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం కోసం రేవంత్ అన్న అడుగులో అడుగువేస్తు నడుస్తున్న మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ చాంద్ పాషా



మియాపూర్,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ప్రపంచ అనస్థీషియా దినోత్సవం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ప్రపం చ అనస్థీషియా దినోత్సవాన్ని హైదరాబాద్‌లోని బేగంపేట్ హోటల్ ప్లాజా వద్ద గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్ట్స్ హైదరాబాద్ మరియు తెలంగాణ శాఖలు సంయుక్తంగా నిర్వహించగా, 200 మందికి పైగా వైద్యులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సంవత్సరానికి థీమ్ గా "నొప్పి తగలకుండా చేయడం నుండి రోగి భద్రత వరకూ ం అనస్థీషియాలజిస్టులు ఎల్లప్పుడూ మనతో ఉంటారు." అన్న లక్ష్యం తో ఈ కార్యక్రమంలో వైద్యుల మధ్య అనుబంధాన్ని పెంచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న జరుపుకునే ఈ దినోత్సవం, 1846లో అమెరికాలో జరిగిన తొలి విజయవంతమైన ఈథర్ అనస్థీషియా ప్రదర్శనకు గుర్తుగా జరుపుకుంటారు. అదే సమయంలో డా. విలియం టి. జి. మోర్టన్ రోగిని బేషుద్ధిగా చేసి, డా. జాన్ కాలిన్స్ వారెన్ శస్త్రచికిత్స నిర్వహించడం ద్వారా బాధరహిత శస్త్రచికిత్స యుగానికి నాంది పలికారు.ఈ సందర్భంగా రంగానికి విశేష సేవలందించిన సీనియర్ వైద్యులు డా. రాజా నర్సింగ్‌రావు, డా. ఎంఎస్‌ఆర్‌సి మూర్తి, డా. పద్మజలను ఘనంగా సత్కరించారు.సంస్థ తెలంగాణ కార్యదర్శి డా. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ం "179 సంవత్సరాల క్రితం జరిగిన ఆ ఘట్టమే ఆధునిక శస్త్రచికిత్సకు మార్గదర్శకం అయ్యింది. అది వైద్య చరిత్రలో గొప్ప మైలురాయి," అన్నారు. హైదరాబాద్ ప్రతినిధి డా. వేణుగోపాల్ కులకర్ణి మాట్లాడుతూ ం "ప్రతి శస్త్రచికిత్స వెనుక ఉన్న మౌన వీరులు అనస్థీషియాలజిస్టులు. రోగి భద్రత కోసం వారు ఎల్లప్పుడూ అహర్నిశలు కృషి చేస్తున్నారు," అన్నారు. ఆయన ప్రకారం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 50,000 మంది అనస్థీషియాలజిస్టులు పనిచేస్తుండగా, వారిలో తెలంగాణలో 7,000 మంది, హైదరాబాద్‌లో 3,000 మంది ఉన్నారు.డా. శ్రీకాంత్, కోశాధికారి మాట్లాడుతూ ం "అల్ట్రాసౌండ్ సాంకేతికత రాకతో అనస్థీషియా మరింత భద్రతాయుతంగా మారింది. రియల్‌టైమ్‌లో నర్వ్స్, రక్తనాళాలు, సూదిస్థానం చూసే అవకాశం కలగడం రోగి సంరక్షణలో కీలకమైన పురోగతి," అన్నారు.డా. ఆదిత్య విక్రమ్ కాబ్రా మాట్లాడుతూ ం "అనస్థీషియాలజిస్టులను నేషనల్ మెడికల్ కౌన్సిల్ అధికారికంగా వైద్య నిపుణులుగా గుర్తించాలి. మేము శస్త్రచికిత్సకు ముందు, సమయంలో, మరియు తరువాత రోగుల సంరక్షణ బాధ్యతను నిర్వర్తిస్తాం," అని తెలిపారు. ఆయన మహిళా వైద్యులు ఈ రంగంలో వేగంగా ఎదుగుతున్నారని కూడా పేర్కొన్నారు.కార్యక్రమం చివరలో నిర్వాహకులు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, రోగి భద్రతా భావనతో సేవ కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో శేరిలింగంపల్లి యువ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ విస్తృత ఎన్నికల ప్రచారం చేశారు. తన అనుచరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారాస అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ తరపున ఎన్నికల ప్రచారంలో ఆమెతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగంటి సునీత ను శాలువాతో సత్కరించారు. అనంతరం అభ్యర్థితో కలిసి పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. రవీందర్ యాదవ్ తో పాటు పార్టీ ముఖ్య నేతలు స్థానిక ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు. కేసీఆర్ పాలనలో అందిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాడు మున్సిపల్ మంత్రి హైదరాబాద్ ను అభివృద్ధి చేసి ప్రపంచ నగరాల సరసన నిలబెట్టారని కొనియాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించబోతుందని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## పురానీహవేలీలో నగర పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా వి.సి. సజ్జనర్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మొదటిసారిగా శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా పురానీహవేలీలోగల నగర పోలీస్ కమీషనర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా ఇక్కడి అధికార,సిబ్బందికి కమ్యూనిటీ పోలీసింగ్ విధానం,ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను ప్రత్యేకంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుని, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. 1920 సంవత్సరంనుంచి 2002వరకు పురానీహవేలీలోగల హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయాన్ని నగర కొత్వాల్ కార్యాలయంగా నగర ప్రజలకు ఎంతో సేవలు అందించిన ఘనత ఇక్కడి పురానీహవేలీ కొత్వాల్ కార్యాలయానికే దక్కిందన్నారు. నగర పోలీసు యంత్రాంగంఅంతా సమిష్టిగా తమకు అప్పగించిన విధులను నిర్వహించి, నగరాన్ని నేరరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు, సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రాతోపాటు పోలీసు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొట్ట మొదటిసారిగా పురానీహవేలీ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయానికి విచ్చేసిన నేపథ్యంలో, ఇక్కడి కార్యాలయ పోలీసు అధికారులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌ను ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

## బంగారు అభరణాలను దొంగిలించిన నిందితుడిని అరెస్టు చేసిన దోమలగూడ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారు అభరణాలను దొంగిలించిన ఓ నిందితుడిని దోమలగూడ పోలీసులు అరెస్టుచేసి, అతనివద్దనుంచి 6.7 తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను డి.సి.పి. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కృష్ణ జిల్లా కంకిపాడులోని కందేరు గ్రామానికి చెందిన నిందితుడు పార్వతి శంకర మఠం గోవర్ధన్ (27)తాత్కలికంగా హిమాయత్‌నగర్‌లోని హెరిటెజ్ అపార్టుమెంట్‌లో కేర్ టేకర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను ఈనెల 12వ తేదిన బాధిత ఇంట్లోనున్న వృద్దులకు కేర్ టేకర్‌గా పనిచేస్తున్న నిందితుడు,వృద్దురాలు అనసూజను బలంగాకొట్టి,ఆమె మెడలోనున్న బంగారు అభరణాలను దొంగిలించి పరారిఅయ్యాడు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబీకులు ఈనెల 13వ తేదిన లిఖిత పూర్వకంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. కేసు నమోదు చేసుకున్న తమ పోలీసులు సి.సి.కెమెరాలద్వారా నిందితుడి ఆచూకి పసిగట్టి,ఏట్టకేలకు శుక్రవారం నిందితుడిని తమ పోలీసులు చాకచక్యంగా అరెస్టుచేసి,అతనివద్దనుంచి 6.7 తులాల బంగారు అభరణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. శిల్పవల్లీ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. బి. ఆనంద్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. సుధాకర్‌రావు,ఎస్.ఐ.లు పి. నిరంజన్, గిరి శ్రీకాంత్‌తోపాటు పోలీస్ సిబ్బంది,క్రైమ్ టీమ్‌లు పాల్గొన్నారు.

## కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన నగర అదనపు పోలీస్ కమిషనర్ ( క్రైమ్స్ )ఎం. శ్రీనివాస్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో శుక్రవారం నగర అదనపు పోలీస్ కమీషనర్ ( క్రైమ్స్) ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్లు చేపట్టిన విధులు, వారి పనితీరుపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్ కేసుల్లో ప్రధానంగా సి.డి.ఓ. కేసులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, సరియైన సమయంలో కోర్టులో ఛార్జీషీట్‌లను సమర్పించాలని,నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులకు తగిన శిక్షలు పడేవిధంగా ఛార్జీషీట్లను,సాక్ష్యాలను కోర్టుకు అందజేసేవిధంగా పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని అదనపు సి.పి. సూచించారు. ఈ సమావేశంలో సి.సి.ఎస్. అదనపు డి.సి.పి. జి. మనోహర్,సి.ఎం.ఎస్. ఇన్‌స్పెక్టర్ పి. పద్మతోపాటు సి.ఎం.ఎస్. సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంద్రియలో 'గోల్డెన్ గజెల్' ఆవిష్కరణ




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన జ్యువెలరీ బ్రాండ్ ఇంద్రియ 'గోల్డెన్ గజెల్'ను ఆవిష్కరించింది. ఈ ఆర్ట్ ఆకట్టుకునే రీతిలో రూపుదిద్దుకుంది. దీనిని బంగారు మెష్‌తో రూపొందించారు. పుష్పాలతో అలంకరణ చేశారు. రంగురంగుల కాంతుల్లో మెరుస్తూ ఉన్న ఈ శిల్పం కస్టమర్లను మంత్రముగ్ధులను చేయనుంది. ఈ సందర్భంగా ఇంద్రియ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శాంతిస్వరూప్ పాండా మాట్లాడుతూ ఈ ప్రత్యేక కార్యక్రమంతో నగరంలో మా బ్రాండ్ పండుగ సీజన్ వేడుకలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ గజెల్ కేవలం కళాత్మక శిల్పం మాత్రమే కాదని, ఇది భారతీయ స్త్రీ సౌందర్యం, లావణ్యం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అన్నారు. శాంతికి, శక్తికి ప్రతిరూపం అయిన ఈ శిల్పం సంస్కృతిపరమైన మూలాలు, ఆధునిక సొగసు అనే ద్వంద్వ విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ 'గోల్డెన్ గజెల్' ఆర్ట్ కళాత్మకత పట్ల ఉన్న మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. గజెల్ అనేది ఇంద్రియ బ్రాండ్ చిహ్నమన్నారు. ఎందుకంటే, అది లావణ్యం, సౌందర్యం, తదితర లక్షణాలను ప్రతిబింబిస్తుందన్నారు. ఇవే మా బ్రాండ్ ప్రధాన విలువలు అన్నారు. దాని సున్నితమైన, శక్తివంతమైన రూపం ఆధునిక భారతీయ స్త్రీ ఆత్మను ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఈ ఆర్ట్ హైదరాబాద్ కస్టమర్ల శ్రేయస్సు, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.

## నేడు సాహితీ జిగీష 3వ వార్షికోత్సవ!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సాహితీ జిగీష -సంస్థ 3వ వార్షికోత్సవం కేవీరమణాచారి క్యాంపు ఆఫీసులో (మాసబ్‌ట్యాంక్)నేడు అక్టోబర్18 శనివారం సాయంత్రం 5గం.లకు నిర్వహిస్తున్నారు.డా.కేవీ రమణాచారి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తారు. ఇదో విశేషమైన ప్రత్యేక ఆకర్షణ అని చెప్పవచ్చు. డా.కేవీరమణాచారి, లత దంపతులతో పాటు, సీహెచ్ శివచంద్ర-శ్రీదేవి, పి.సాయిరెడ్డి-సురేఖ దంపతులను సత్కరించనున్నారు. డా.ఓలేటి పార్వతీశం, ఆచార్య టి.గౌరీశంకర్, ఆచార్య ఫణీంద్ర అతిథులుగా పాల్గొంటున్నారు. గురువు- అంశంపై కవయిత్రీ సమ్మేళనం ఉంటుంది. డా.పీవీ శశి కవిసమ్మేళనాన్ని సమన్వయం చేస్తారు. కే.లలితాపరమేశ్వరి, ధూళిపాళ అరుణ, పొత్తూరి జయలక్ష్మి, మరుమాముల అపర్ణ, శిష్ట్లా మాధవి, డి.రమణమ్మ, పి.జ్యోతి, ఎం.అలివేణి, మండపాక అరుణ కుమారి -కవితాగానం చేస్తారు.ఈమేరకు సాహితీజిగీష వ్యవస్థాపకులు డా.పులిగడ్డ విజయలక్ష్మి, బి.రామచంద్రరావు అధ్యక్షులు, రఘుశ్రీ ఉపాధ్యక్షులు ఈ వివరాలను తెలిపారు.

## వర్క్ షాప్!!



ఉస్మానియా మెడికల్ కాలేజీ లో క్లాసికల్ డాన్స్ వర్క్ షాప్ జరిగింది.డాక్టర్ కేపీవీకే కుందనిక మెడికల్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రదర్శించిన నృత్యోత్సవం సమ్మోహనంగా సాగింది.: **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

## బీసీ ఉద్యమానికి ఓయూ సిద్ధం ఓయూ బీసీ జేఏసీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల్లో,చట్ట సభల్లో, విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనీ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్ లో జరిగిన చర్చ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ల కోసం భవిష్యత్తు ఉద్యమానికి మరియు బీసీ జేఏసీ ఇచ్చిన బందుకు %ాఖ దీజ జీూజ% సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని బీసీ విద్యార్థి నాయకులు ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి తొమ్మిదవ షెడ్యూల్లో బిసి బిల్లు చేర్చే విధంగా, బీసీ బిల్లులకు చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోనేలా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని. ప్రభుత్వం పంపిన బీసీ బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలని ముక్త కంఠంతో డిమాండ్ చేయడం జరిగింది. రేపు జరిగే బీసీ జేఏసీ తలపెట్టిన బందుకు ప్రజలు,విద్య,వ్యాపార, వాణిజ్య సంస్థల యాజమాన్యాలు, వివిధ రంగాల సంస్థలు బందులో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేయాలని %ాఖ దీజ జీూజ% తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు సభ అధ్యక్షత డా :సాంబశివ గౌడ్, డా:నిజ్జన రమేష్ ముదిరాజ్ వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లు కొండ నగేశ్వర్ రావ్, ప్రొఫెసర్ రామయ్య శపర్డ్, పరం దాములు, వట్టి కూటి రామారావు గౌడ్, చెన్నయ్య ముదిరాజ్, లోకేష్ యాదవ్, చరణ్ యాదవ్, బొమ్మ హన్మంత రావ్, రాస వెంకట్ ముదిరాజ్, బాల్ రాజ్ యాదవ్, పుప్పాల మల్లేష్,తోట్ల స్వామి యాదవ్, రెడ్డి శ్రీనివాస్, జంపాల రాజేష్, జగన్ ముదిరాజ్ , మాలిగ లింగ స్వామి, శివరాత్రి ప్రశాంత్, టి కే శివ ప్రసాద్, శ్రీశైలం యాదవ్, బాలకృష్ణ నేత, మాసం పల్లి అరుణ్ కుమార్, ఎల్చర్ల దాత్తాద్రి,బొల్లె పల్లి స్వామి గౌడ్, పూసల రమేష్, బైరు నాగరాజు గౌడ్, రమేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శరత్ నాయక్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు పోరాటం చేయాలి

**మన ఆలోచన సాధన సమితి ▶▶ (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు ▶▶ బందుకు సహకరించాలని కోరుతూ బీసీల చైతన్యం కోసం ఆవిర్భవించిన మాస ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వినతి పత్రాల సమర్పణ ▶▶ బీసీ జేఏసీ బంద్ ను విజయవంతం చేయాలి ▶▶ బీసీలకు రిజర్వేషన్లు అమలు చేశాకనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి**





హైదరాబాద్, మేజర్ న్యూస్: వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ఫర్ జస్టిస్ పేరుతో బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బందును విజయవంతం చేయడం కోసం వివిధ పాఠశాలలను, వివిధ కాలేజీలను, వివిధ వాణిజ్య సంస్థలను, వివిధ ఆర్టీసీ డిపోలను, కమర్షియల్ కాంప్లెక్స్ లను, డీమార్ట్ లాంటి బహుళ వాణిజ్య సంస్థలను కలిసి వారికి రేపటి బందును విజయవంతం అయ్యేలాగా సహకరించాలని కోరడం జరిగింది. అలాగే 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు న్యాయం జరగడం కోసం జరుగుతున్న ఈ బందులో సబ్బండ వర్గాలు పాల్గొని మన కోసం జరుగుతున్న పోరాటంలో మనం భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాలలో మన ఆలోచన సాధన సమితి గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ, దొంత ఆనందం, పూస నరసింహ బెస్త, ఉపాధ్యక్షులు నేవెళ్ల దేవేందర్, క్యాతూరి విద్యాసాగర్ ముదిరాజ్, కోరంగి దుర్గా రాణి, ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, గోద మల్లికార్జున గౌడ్, కార్యదర్శులు గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, పానుగంటి రవి మేరు, శ్రీగాది కృష్ణయ్య నాయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నక్కా కాశీనాథ్ నేత, ప్రచార కార్యదర్శులు పెద్దవూర బ్రహ్మయ్య రజక, జక్కుల బాలరాజ్ యాదవ్, శ్యామల యాదగిరి వంశ రాజు, అధికార ప్రతినిధులు సిలువేరు శంకర్ ప్రజాపతి, మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, ఆవుల వెంకట్ యాదవ్, వివిధ జిల్లాలలో మన ఆలోచన సాధన సమితి శ్రేణులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ కే ఎంఐఎం మద్దతు



జూబ్లీహిల్స్,మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఎన్నికలు తమ మద్దతుపై ఎం ఐ ఎం అధినేత అసదుద్దీన్ పూర్తి స్పష్టత ఇచ్చారు.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు ఇస్తున్నట్లు సంకేతాలు శుక్రవారం ఇచ్చారు. పదేళ్లు బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అభివృద్ధి జరగలేదని.. నియోజకవర్గంలో ఉన్న మురికివాడల్లో సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. సెంటిమెంట్ కంటే అభివృద్ధి ముఖ్యమని.. అసెంబ్లీ ఎన్నికల్లో 37 శాతం ఓట్లు సాధించిన గులాబీ పార్టీ పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి కేవలం 15 శాతం ఓట్లు మాత్రమే సాధించిందని అసదుద్దీన్ చెప్పారు.. బీ ఆర్ ఎస్ ఓట్లన్నీ ఎంపీ ఎన్నికలలో బీజేపీకి మళ్లినట్లుగా స్పష్టమవుతోందని ఆయన విశ్లేషించారు.. అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లుగా అసద్ స్పష్టం చేసారు. అయితే తాను ప్రచారంలో మాత్రం పాల్గొనబోనని చెప్పారు...

# బీసీ రిజర్వేషన్లపై జరుగుతున్న బందుకు అందరూ సహకరించాలి

**-42% రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు పోరాటం చేయాలి -తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా అందరూ ఒకటే పోరాటం చేయాలి -సీనియర్ ఐఏఎస్ అధికారి పరిక పరికిపండ్ల నరసరి పుస్తకాలు రచించారు -జన అధికార సమితి బీసీ రిజర్వేషన్ల పోరాటానికై ముందుంటుంది -జనాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు చీరల నారాయణ**



హైదరాబాద్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు అందరం ఒకటే పోరాటం చేయాలని, బీసీ జేఏసీ ఇచ్చిన బందుకు తెలంగాణ ప్రజలు పూర్తిగా సహకరించాలని జనాధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ కోరారు. బీసీ రిజర్వేషన్ల అమలుకై మధ్యప్రదేశ్ రూరల్ వాటర్ స్కీం ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికి పనుల నరహరి ఆరోగ్య దాయక పోరాటం చేస్తున్నారని, బీసీ ప్రజలకు రావాల్సిన రిజర్వేషన్లపై పలు పుస్తకాలు రచించి దేశవ్యాప్తంగా బీసీలను చైతన్యం చేస్తున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు లెఫ్ట్ రైట్ తో పాటు సామాన్య ప్రజలను సైతం తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు.

42% బిసి రిజర్వేషన్ సుప్రీం కోర్టులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్ కొట్టివేసి పాత రిజర్వేషన్స్ తోనే ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. ఇప్పుడు బంతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉందన్నారు. బిసిల పాత రిజర్వేషన్లతో ఎన్నికల్లోకి వెళ్ళుతారా? లేక 42% రిజర్వేషన్స్ కోసం ఎన్నికలను నిర్వహించకుండా ఉంటారా?

ఎం జరుగుతుందో బిసిల జనం నాయకులు గమనిస్తే ఒకటి మాత్రం నిజం అని చెప్పక తప్పదు అన్నారు. మేమే (కాంగ్రెస్)బిసిలకు రిజర్వేషన్ ఇచ్చే పార్టీ అని అన్నారు. రాజ్యాంగం ప్రకారం 9వ షెడ్యూల్ ప్రకారం చట్టం ఆమోదం పొందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జన,కుల గణన చేయలేదు. ఈ రెండు జాతీయ పార్టీల డ్రామాలతో కాలయాపన చేయడం మినహా బిసిలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఇట్లాగే చోద్యం చూస్తూ ఉంటే ఉపయేగం ఉంటుందా అని ప్రశ్నించారు. తెలంగాణలో మరో బిసిల సకలజనసమ్మె జరుగాలి. అవసరమైతే మిలియన్ మార్చ్ జరుగాలి. రాజకీయ జేఏసీ ఏర్పాడాలన్నారు. రాజకీయ ఉద్యమాలు జరిగితే తప్ప బిసిలకు సరియైన న్యాయం జరుగదన్నారు. అన్ని రాజకీయ పార్టీలలోని బిసి నాయకులు అందరూ ఏకమై ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే తమ పదవులకు రాజీనామాలు చేసే విధంగా తెలంగాణ బిసి ప్రజలు ఉద్యమించే సమయం ఆసన్నమైంది. బిసిల చైతన్యం వర్ధిల్లాలి. బిసిల ఐక్యమత్యంనకు చైతన్యపు జెండా ఎగురవేయాలన్నారు. కదలండి అడుగులో అడుగు వేసుకుంటూ బిసిల చైతన్యం ద్యేయంగా, రాజ్యాధికారంమే లక్ష్యంగా ఉద్యమించాలన్నారు, ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణ బంద్‌కు పూర్తి మద్దతు ఇవ్వండి : గణేష్ కుమార్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ బంద్ కు పూర్తి మద్దతు ఇవ్వాలని సీనియర్ నాయకులు జిల్లా గణేష్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ జేఏసీ ఆదేశానుసారం ఆల్విన్ కాలనీ వివేకానంద నగర్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ కుమార్ యాదవ్, ఏకాంత్ గౌడ్, పుట్ట శివశంకర్ ల ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులు వివిధ కులసంగాల నాయకులుతో కలిసి రాజ్యగ బద్ధంగా 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు అయ్యేతవరకు బిసిలు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. నేడు జరగబోయే తెలంగాణ బంద్ కు పూర్తి మద్దతు తెలుపుతూ శేరిలింగంపల్లి అన్ని డివిజన్లలో సంపూర్ణ బందుకు పిలుపునిచ్చారు. ఈ బంద్ కు అన్ని డిపార్ట్మెంట్ వాళ్ళు, వివిధ సంఘాల వారు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, ఆటో యూనియన్లు, ఆర్టీసీ యూనియన్లు, విద్యాసంస్థలు సహకరించి బంద్ ను విజయవంతం చేయవలసిందిగా వినతి పాత్రములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇమంది వెంకట నర్సింగరావు, రాములు, నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలే కడుపులకు హరిత విప్లవం అన్నం పెట్టింది

### ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తెచ్చిన హరిత విప్లవం వల్ల కాలే కడుపులకు అన్నం దొరికిందని ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో రచయిత కనగిరి సత్యనారాయణ ప్రసాద్ రచించిన ఈ 21 వ శతాబ్దపు కొత్త రాజకీయ నీతి తెలుగు అనువాదం పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత, కొత్త రాజకీయాలను పోల్చుతూ కొత్త కాన్సెప్ట్ ను ఈ తరానికి అందించే ప్రయత్నం పుస్తకం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రచయిత ఎస్ఎన్ ప్రసాదును మెచ్చుకున్నారు. నేటి తరం రాజకీయాల్లో తమలాంటి వారిమీ ఇమడలేక పోతున్నామని అన్నారు. దేశంలో రెండో హరిత విప్లవం రావాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గత 10 ఏళ్లలో అన్ని వ్యవస్థలు ధ్వంసం అయ్యాయని చెప్పారు. తెలంగాణ సాధన చాలా ఆలస్యమైందని, లేకుంటే అభివృద్ధిలో ఇంకా ముందుండేవారిని అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరాగాంధీల బలమైన నాయకత్వం వల్లనే దేశంలో ఎంతో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా రచయిత సత్యనారాయణ ప్రసాద్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని పుస్తకంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.



జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా యూసుఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# ప్రజలంతా స్వచ్ఛందంగా బందు పాటించాలి



**- సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా స్టే ఇవ్వడం సరికాదు - నోటిఫికేషన్ అనంతరం స్టేట్ ఎట్లా ఇస్తారు - ఉదయం 4:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బందు సాగుతుంది -30 బీసీ సంఘాలు వేసిన ఇంప్లీడ్ పిటిషన్ ను కోర్టు వినలేదు**
**- మెడికల్, హాస్పిటల్ కు బందులో మినహాయింపు**
**- బందు తర్వాత విస్తృత సమావేశం**
**- ముందస్తు అరెస్టులు వద్దంటూ డీజీపీకి వినతి**
**- బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య వెల్లడి**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా హైకోర్టు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక స్టే విధించడం రాజ్యాంగ విరుద్ధమని బీసీ జేఏసీ చైర్మన్,ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బందు నేడు ఉదయం 4:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు. శుక్రవారం బీసీ జేఏసీ కో చైర్మన్ నారగోని అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణతో కలిసి మాట్లాడారు. ఈ బందులో మెడికల్ షాపులు, హాస్పిటల్స్ మాత్రమే మినహాయింపు ఉందని తెలిపారు. హైకోర్టు 30 బీసీ సంఘాలు వేసిన ఇంప్లీడ్ పిటీషనర్ల వాదనలు వినకుండానే స్టే విధించడం దురదృష్టకరమన్నారు. జనాభా లెక్కలు ఉంటే రిజర్వేషన్లకు 50 శాతం సీలింగు వర్తించదనే సుప్రీంకోర్టు తీర్పును గుర్తు చేశారు. ఎలాంటి అవరోధాలు లేని జీవోకు స్టే ఎందుకని ఆయన ప్రశ్నించారు. న్యాయం కోసమే బీసీలు బందుకు పిలుపునిచ్చారని అన్నారు. అన్ని పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, సంచార జాతులు మద్దతు ఇచ్చిన ఈ బందులో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన హక్కులు బీసీలకు ఇచ్చేవరకు యుద్ధం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. న్యాయం కోసం జరుగుతున్న ఈ బందులో బీసీ నేతలను ముందస్తు అరెస్టులు చేయొద్దని డీజీపీకి విజ్ఞప్తి చేశారు. అటువంటి ఘటనలు జరుగుతే ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వెల్లడించారు. బందు అనంతరం విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో బీసీ నేతలు అల్లంపల్లి రామకోటి, ఉదయనేత, కొండ దేవయ్య, హరి సింగ్ , శారద, మోడీ రాందేవ్, రవి యాదవ్, బాలయ్య , వీరన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి కర్ణాకర్ నియామకం

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కు కృతజ్ఞత తెలిపిన మొగిలి కర్ణాకర్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి కర్ణాకర్ నియమి తులయ్యారు. మౌలాలి, ఈసీఐఎల్ ప్రాంత వాసులకు సుపరిచితుడైన మొగిలి కర్ణాకర్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి దక్కడంతో శుక్రవారం మౌలాలి గాయత్రీనగర్ లో ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసు కున్నారు. హైదరాబాద్ లోని పార్క్ హయత్ హెూటల్లో నిర్వహించిన సమావేశంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందుకున్న మొగిలి కర్ణాకర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ నిర్మాత బన్నీ వాసు, శరత్ చంద్రలను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మొగిలి కర్ణాకర్ కు ప్రేమ్ కుమార్ ముదిరాజు అభినందనలు తెలియజేశారు.

## యువతకు 'జూబ్లీహిల్స్' ఓ ప్రయోగశాల!-గోపరాజు రవి



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః రాజకీయాల పట్ల ఆసక్తి చూపుతున్న యువతకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓ 'ప్రయోగశాల' అని 'తెలుగురాజ్యం కల్చరల్ ఫౌండేషన్' అధ్యక్షులు గోపరాజు రవికుమార్ అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం, ప్రచారం, ఎన్నికలు జరిగే తీరు, గెలుపుకోసం ఉన్న అవకాశాలు ,ప్రత్యర్థుల నుండి వచ్చే సవాళ్ళు-తదితర అంశాలు ప్రాక్టికల్ గా తెలుసుకోవాలంటే ఔత్సాహిక యువ రాజకీయ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా చాటాలని గోపరాజురవి సూచించారు. ప్రధాన పార్టీలకు ధీటుగా యువత ఉప ఎన్నికల్లో నామినేషన్ వేసి పోటీలో నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య రక్షణ యువత చేతిలోనే ఉందని ఆయన అన్నారు. రాజకీయాల్లోకి యువ రక్తం రావాలని ,రేపటి భవితకు నేటి యువత పునాది వేయాలని కోరారు.

## సీపీఆర్ అవగాహన వారోత్సవం సందర్భంగా ఆకట్టుకున్న సోమాజిగూడ నర్సింగ్ కళాశాల విద్యార్థుల స్ట్రీట్ ప్లే



సోమాజిగూడ/మేజర్ న్యూస్:. సోమాజిగూడలోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్) పై అవగాహన కల్పించే ఉద్దేశంతో స్ట్రీట్ ప్లే (%హీతీవవ్ ాశ్రీఝఎ%) నిర్వహించారు. అక్టోబర్ 13 నుంచి 17 వరకు జరుగుతున్న లి"%జూ=% అవగాహన వారోత్సవం"లిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

బీఎస్సీ నర్సింగ్ 3వ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన ఈ స్ట్రీట్ ప్లే ప్రజల్లో మంచి స్పందనను రేకెత్తించింది. అకస్మాత్తుగా గుండె ఆగిన సందర్భాల్లో ప్రాణరక్షణకు సీపీఆర్ ఎంత ముఖ్యమో విద్యార్థులు సజీవంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. భగ్యలక్ష్మి మరియు ఫ్యాకల్టీ పర్యవేక్షణలో జరిగింది. కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం. సునీతా ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రజల్లో వైద్య అత్యవసర పరిస్థితులపై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ చర్య చేపట్టారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. సునీతా మాట్లాడుతూ ు "సీపీఆర్ పద్ధతులు తెలుసుకోవడం ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. సమయానికి సరైన రీతిలో స్పందిస్తే ప్రాణాలు రక్షించవచ్చు. విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణం," అని తెలిపారు.

పి. భగ్యలక్ష్మి మాట్లాడుతూ "వైద్య విద్యార్థులు కేవలం తరగతి గదుల్లోనే కాదు, సమాజంలో అవగాహన పెంపొందించడంలో కూడా భాగస్వాములు కావాలి. ఈ స్ట్రీట్ ప్లే ఆ దిశగా ఒక మంచి ప్రయత్నం," అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు సీపీఆర్ దశలను, అత్యవసర సహాయం అందించే పద్ధతులను ప్రదర్శిస్తూ ప్రజలతో చురుకైన చర్చ జరిపారు. కార్యక్రమం చూసిన ప్రజలు విద్యార్థుల సేవా తపనను ప్రశంసించారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమం లో సామాజిక కార్యకర్త మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మల్లికార్జుననగర్ లో గల అప్పర్ ప్రైమరి పాఠశాలలో వెస్ట్ మల్కాజి గిరి సత్యసాయి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉచిత దంత పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైమావతి పర్య వేక్షణలో దంత పరీక్షలం చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు టూత్ బ్రెష్, పేస్ట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ రాధా, విజయలక్ష్మి, పాఠశాల నిర్వాహ కురాలు భారతి, రేణుక, భారతి, ఇందిరా, క్రిష్ణకుమారి, సునీత, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్, సుబ్బారాయుడు, వై.శంకర్రావు, ఏ.విస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం




**▶▶ మందలపు సాయిబాబా చౌదరి సేవలు సమాజానికి ఆదర్శనీయం ▶▶ ఉచిత వైద్య శిబిరంలో వందలాది మంది ▶▶ హాజరు కావడం గొప్ప విషయం ▶▶ కేజిఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్**




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో శుక్రవారం మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేజిఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్ విచ్చేసి మెడికల్ క్యాంప్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందలపు సాయి బాబు చౌదరి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని ఎంతోమందికి చేదోడు వాదోడుగా అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారని కరోనా లో కూడా ఎంతోమందికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనునిత్యం సేవలను అందించారని కొని ఆడారు ఇలాంటి వ్యక్తి రాబోయే రోజుల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఎల్లప్పుడూ నా యొక్క సహాయ సహకారాలు అందుతాయని తెలియజేశారు కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, రాఘవేంద్రరావు, ఎస్ ఆర్ మోటార్స్ శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, వసంత సునీల్, అన్నే బాబ్జి, చావా శ్రీనివాస్, కాజా నవీన్, నైన్ యాడ్స్ లక్ష్మణ్, గంగాధర్, రేఖా రాజు, బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్ అరవింద్, ప్రవల్లిక, రేణుక డాక్టర్,బిందు, డాక్టర్ కృష్ణ ప్రసాద్, మరియు 25 మంది స్టాప్,మరియు సుమారుగా 300మంది స్త్రీ పురుషులు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవడం జరిగింది పబ్లిక్ మాట్లాడుతూ ఇలాంటి గొప్ప హెల్త్ క్యాంప్ ని ఏర్పాటు చేసిన సాయి బాబు చౌదరిని అభినందించారు.

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం : ఏనుగుల బ్రదర్స్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యంమని ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారని, ఉదయాస్తమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారని అలాంటి అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యమని ఏనుగుల బ్రదర్స్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ లో వెలసినటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం నందు నుండి అయ్యప్ప స్వాములకు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో 41రోజులు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురు స్వామి పాల్గొని వారి చేతుల మీదుగా అన్న ప్రసాదాన్ని వడ్డించడం జరిగింది. వారితో మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల మాధవరెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల నడుమ పేషంట్ల బట్టలు ఉతికే లాండ్రీ పెట్టవద్దు : కార్పొరేటర్ శ్రవణ్

## -ఆసుపత్రి ఎదుట గీతానగర్ వాసులతో కలిసి కార్పొరేటర్ శ్రవణ్ ఆందోళన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జనావాసాల నడుమ పేషంట్ల బట్టలు ఉతికే లాండ్రీ ఏర్పాటు చేయవద్దని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. శుక్రవారం ఆయన, గీతానగర్ కాలనీ వాసులతో కలిసి మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద గీతా నగర్ కాలనీ వాసులతో కలిసి శ్రవణ్ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ కాలనీ వాసుల ఇళ్లను అనుకోని, కాలనీ లేఔట్ లో ఉన్న రోడ్డుని కబ్జా చేస్తూ ఇన్ పేషంట్ల బట్టలు ఉతికే లాండ్రీ నిర్మిస్తుండగా కాలనీ వారు అభ్యంతరం తెలియచేస్తున్నారని తెలిపారు.ఏ మాత్రం సెట్ బాక్ లేకుండా పక్క వారి గోడకు అనించి పేషంట్ల బట్టలు ఉతికే లాండ్రీ ని పెట్టడం వల్ల స్థానికులకు అనేక రకాలుగా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉండడంతో ల్యాండ్రి స్థలాన్ని మార్చుకోవాలని కార్పొరే టర్, ఆసుపత్రి అధికారులను కోరారు. దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులకు కార్పోరేటర్ ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఆసుపత్రి డాక్టర్ సంగీత్ మాట్లాడుతూ... స్థానికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వేరే ప్రాంతంలో లాండ్రిని పెడతామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ఆందోళన విరమించి ఇక్కడ నుంచి వెళ్ళి పోయారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, ఏఈ నవీన్, రమేష్,రాజు కాలనీవాసులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, రామకృష్ణ, సురేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజీగా బీఆర్ఎస్ నేతలు

## ముస్లింలను కలిసి మద్దతు కోరిన మౌలాలి బీఆర్ఎస్ నేతలు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మౌలాలికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, ఇబ్రహీం, బుద్ధి నర్సింగ్ రావు, నవాబ్ తదితరులు శ్రీ నగర్ కాలనీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా మసీదుల వద్ద ముస్లింల ను కలిసి వారి మద్దతు కోరారు.ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరో మారు బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను వివరిస్తూ, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను బీఆర్ఎస్ నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్ తదితరులు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలు బీఆర్ ఎస్ ను మరో మారు గెలిపిస్తాయన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపు ఖాయమైందని ఆమె ఎన్నికల ప్రచారానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందన్నారు.

# కోణార్క్ ఎలక్ట్రానిక్స్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

కొంపల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ నియోజకవర్గం నాగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోణార్క్ ఎలక్ట్రానిక్స్ ను శుక్రవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నల్ల శ్రీకాంత్ గౌడ్, ఈ.రవీందర్, కె.రాకేష్, నల్ల వేణు, నల్ల ప్రసాద్ గౌడ్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేత గౌలికర్ రవీందర్‌కు మాతృవియోగం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌలికర్ రవీందర్ మాతృమూర్తి గౌలికర్ శకుంతలబాయి శుక్ర వారం కన్నుమూశారు. ఆమె పరమపదించా రన్న సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశే ఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నేరేడ్ మెట్ కృపా కాం ప్లెక్స్ సమీపంలోని రవీందర్ నివాసానికి వెళ్ళి, శకుంతలబాయి భౌతిక ఖాయాన్ని దర్శించి, పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు.ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబీకులను ఆయన పరా మర్శించి తన సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు ఎన్.వీరేశంయాదవ్, గౌలీ కర్ శైలేంధర్, గౌలికర్ దినేష్, గౌలీకర్ నరేంద ర్ తదితరులు ఉన్నారు

# జీతాల్లేక లైబ్రరీ ఉద్యోగుల్లో దుఃఖం!

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ లోనూ, రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయ సంస్థల ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులకు పండుగ పూట పస్తులే ఉండాల్సిన పరిస్థితి దాపురించి దుఃఖ పడుతున్నారు.గత 7నెలలుగా జీతాల్లేవు.అధికారులు రేపుమాపు అంటూ అన్నిపండుగలు దాటేసారు. దసరాకు వస్తాయి అనుకుంటే జీతాలు చేతికి అందలేదు. దీపావళి ముందు వస్తాయన్నారు. కానీ దీపావళికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నిరాశ ఎదురైంది.ట్రెజరీ క్లియరెన్స్‌రాలేదని, ఉద్యోగులను తొలగించాలని, కాంట్రాక్ట్ రాలేదని,ఔట్‌సోర్సింగ్ రెన్యువల్ కాలేదని...ఇలా సాకులు చెబుతూ అధికారులు ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశమైనపుడు రాష్ట్ర గ్రంథాలయ పరషత్ అధ్యక్షుడు డా.రియాజ్ ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నీటిపై రాతలా మిగిలిపోయాయి. నగర గ్రంథాలయ సంస్థలో ఛైర్మెన్ ,కార్యద ర్శులు ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల విషయంలో ఇప్పటివరకు ఎలాంటి ఆశాజనకమైన విధానాలను అమలు చేయకపోవడంతో ఉద్యోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యవైఖరిపై ఉద్యోగులు ఆవేదన,ఆగ్రహం చూపుతున్నారు.

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

## పెండ్యాల లక్ష్మణరావు



చార్మినార్, మేజర్ న్యూస్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బి ఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ను గెలిపించాలని కోరుతూ పురాపుల్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పెండ్యాల లక్ష్మణరావు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయమని అన్నారు .షేక్ పేట డివిజన్ లోని రోటరీ కాలనీలో డివిజన్ ఇంచార్జిలు అయినా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్, డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్, నాయకులు ఎల్లేష్ తదితరులతో ప్రచారంలో పాల్గొన్నారు.

# బచ్‌పన్ స్కూల్‌లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుక






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం హిల్ కాలనీ లోని బచ్‌పన్ స్కూల్‌ల గ్రాండ్ పేరెంట్స్ డే వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బచ్‌పన్ స్కూల్స్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీ కాంత్‌రెడ్డి, రూపారెడ్డి, బచ్‌పన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విధ్యార్ధుల అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు, రీజినల్ కార్యాలయ బృందం, అడ్మిన్ బృందం, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రూపారెడ్డి మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రుల దగ్గర కన్న అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యల దగ్గర ఎక్కువ చనువుగా ఉంటారని, వారితోనే ఎక్కువగా మనోభావాలను పంచుకుంటారని, వారు చెప్పే మంచి మంచి మాటలు, కథలు పిల్లలు చక్కగా వింటారని, పెద్దలు తమ అనుభవంతో నేర్చుకున్న పాఠాలను ఆ పిల్లలకు మార్గదర్శకాలుగా నేర్పి వారి జీవితాలను బంగారు బాటలో నడిపించాలన్నారు. ఈ వేడుకకు విచ్చేసిన పిల్లలు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు వారి మనువల గురించి మాట్లాడుతూ వారే తమ ఆనందానికి మాలం అని, వారు తమతో ఎంతో ప్రేమగా ఉంటారో వారు చేసే చిలిపి పనుల గరించి వారి అల్లరి చేష్టలను గురించి చెబుతూ పొంగిపోయారు. విద్యార్ధులు వాళ్ల గ్రాండ్ పేరెంట్స్ ఆట పాటలతో ఈ ఉత్సవం చూపరులకు కను విందు చేసింది.